


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 112 | మంగళవారం 27 - 5 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 112 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 27 TUESDAY MAY 2025 PAGES : 8 Rs :2-00

## పాక్ ద్వేషంతో బతుకుతోంది..
# ఎప్పుడూ అదే ఆలోచన: ప్రధాని మోదీ ఫైర్



న్యూఢిల్లీ : పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడమేనని మండిపడ్డారు.కానీ, భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు.ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశించుకొని ముందుకెళ్తోందని చెప్పారు.2014లో ఇదేరోజు తొలిసారి పీఎంగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. సోమవారం గుజరాత్ పర్యటనలో ఉన్న ఆయన దాహోద్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు.ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్-అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. “దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం.


మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోంది” అని మోదీ అన్నారు. అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. “2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైంది” అని వెల్లడించారు.వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

# దేశీయ సౌర విద్యుత్ ఉత్పత్తిలో ఏపీకి పెద్దపీట: సీఎం చంద్రబాబు

**2030 నాటికి 500 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి దేశ లక్ష్యమన్న చంద్రబాబు**

**దేశీయంగా సౌర పరికరాల తయారీ సామర్థ్యం పెంపుపై కేంద్రం దృష్టి**

**సౌర విద్యుత్ తయారీని ప్రోత్సహించేందుకు ఏపీ ప్రభుత్వ సమగ్ర విధానం: రాష్ట్రంలో లక్షల ఉద్యోగాల కల్పన**



అమరావతి: సౌర విద్యుత్ తయారీ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తోందని, భారత్ సౌర తయారీ కేంద్రంగా రాష్ట్రం ఎదుగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. దేశం నిర్దేశించుకున్న హరిత లక్ష్యాలను చేరుకోవడంలో భాగంగా, స్థానికంగానే సౌర విద్యుత్ పరికరాల తయారీని ప్రోత్సహించడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.2030 నాటికి 500 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తిని సాధించాలనేది మన దేశపు సమున్నత లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా సౌర విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన అన్ని రకాల పరికరాలను దేశీయంగానే తయారు చేసుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సౌర విద్యుత్ పరికరాల తయారీని ప్రోత్సహించేందుకు ఒక సమగ్రమైన విధానాన్ని రూపొందించి అమలుచేస్తోందని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ విధానాలు సత్ఫలితాలనిస్తున్నా యని, దీని ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు భారతదేశ సౌర విద్యుత్ తయారీ కేంద్రంగా రూపుదిద్దుకుంటోందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి మరింత మంది తయారీదారులను ఆకర్షించడం ద్వారా, భారతదేశ హరిత ఇంధన పరివర్తన ప్రక్రియలో మన రాష్ట్రం చురుకైన పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో, ఈ పరిశ్రమల ద్వారా మన రాష్ట్ర ప్రజలకు లక్షలాదిగా ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

# వన్ నేషన్-వన్ ఎలక్షన్ ఆచరణ సాధ్యమే: పవన్ కల్యాణ్



చెన్నై: ‘వన్ నేషన్-వన్ ఎలక్షన్’ దేశానికి అవసరమైన మార్పు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. భారత్‌కున్న సామర్థ్యం రీత్యా ఇది ఆచరణ సాధ్యమేనని చెప్పారు.చెన్నైలో ‘వన్ నేషన్-వన్ ఎలక్షన్’పై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు.“మనసు ఉంటే మార్గం ఉంటుంది. ముందు ప్రారంభిస్తే.. మార్గంలో వచ్చే అడ్డంకులు అధిగమించొచ్చు. సమస్యలు లేవని చెప్పను.. కానీ వాటిని అధిగమించగలం. ఈవీఎంలపై ఆరోపణలు అర్థ రహితం. 2019లో అవే ఈవీఎంలతో వైకాపా గెలిచింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా కూటమి గెలవబోతోంది. మోదీ దేశాన్ని ముందుకు తీసుకెళ్లే నాయకుడు. ఆయన నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది” అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# పార పట్టి మహానాడు పనుల్లో పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయుడు


కడప: రాష్ట్రానికి మంత్రి అయినా పార్టీకి మాత్రం కార్యకర్తనే అంటూ నిమ్మల రామానాయుడు మహానాడు పనుల్లో స్వయంగా పాల్గొన్నారు. మహానాడు సభా ప్రాంగణ కమిటీ కన్వీనర్‌గా ఉన్న ఆయన..వర్షం వల్ల సభా ప్రాంగణంలోకి నీళ్లు రావడంతో స్వయంగా రంగంలోకి దిగారు. పార పట్టి దగ్గరుండి సభా ప్రాంగణాన్ని చదును చేశారు.కడప వేదికగా తెదేపా మహానాడు సంబరం మంగళవారం ప్రారంభమవుతోంది. తెదేపా చరిత్రలో తొలిసారిగా వైఎస్సార్ కడప జిల్లాలో జరుగుతున్న కార్యక్రమానికి ఏర్పాట్లన్నీ దాదాపు పూర్తి కావొచ్చాయి. తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు సోమవారం సాయంత్రం ఇక్కడికి రానున్నారు. అంతకుముందే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ కుప్పం నుంచి కడపకు చేరుకోనున్నారు. ఇప్పటికే మంత్రులంతా తరలివచ్చారు. పార్టీ తోరణాలు, కటౌట్లు, ఫ్లెక్సీలతో మహానాడు ప్రాంగణం, కడప, కమలాపురం నియోజకవర్గాలు పసుపుమయమయ్యాయి. నగర శివార్లలో ఉన్న కమలాపురం నియోజకవర్గం పబ్బాపురం సమీపంలోని 150 ఎకరాల విస్తీర్ణంలో మహానాడు నిర్వహించనున్నారు.

## మద్యం కుంభకోణం కేసు..
# దిలీప్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా




విజయవాడ: వైకాపా హయాంలో జరిగిన రూ.వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణం కేసులో నిందితుడు, రాజ్ కెసిరెడ్డి (ఏ1) ప్రధాన అనుచరుడు దిలీప్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది.విచారణను విజయవాడ ఏసీబీ కోర్టు ఈ నెల 28కి వాయిదా వేసింది. చెన్నై నుంచి విదేశాలకు పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో దిలీప్‌ను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. చెన్నై విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకొని.. సిట్ అధికారులకు సమాచారమిచ్చారు. అప్పటికే దిలీప్ కదలికలపై నిఘా పెట్టిన అధికారులు చెన్నైలోనే మకాం వేసి ఉండటంతో.. వెంటనే విమానాశ్రయానికి వెళ్లి అదుపులోకి తీసుకొని విజయవాడ ఏసీబీ న్యాయస్థానంలో హాజరు పరచగా.. అప్పటి నుంచి రిమాండ్‌లో ఉన్నారు.

## వైఎస్సార్ జిల్లా పేరు మారింది..
# జీవో జారీ చేసిన ఏపీ ప్రభుత్వం




అమరావతి: వైఎస్సార్ జిల్లా పేరును ‘వైఎస్సార్ కడప జిల్లా’గా పునరుద్ధరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మార్పునకు సంబంధించి ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా తాజాగా జీవో విడుదలైంది.వివరాల్లోకి వెళితే, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి మరణానంతరం కడప జిల్లాకు ఆయన జ్ఞాపకార్థం ‘వైఎస్సార్ కడప జిల్లా’గా నామకరణం చేశారు. అయితే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ‘కడప’ పదాన్ని తొలగించి కేవలం ‘వైఎస్సార్ జిల్లా’గా వ్యవహరించడం మొదలుపెట్టింది. ఈ చర్యపై అప్పట్లో ప్రజాసంఘాలు, పౌరహక్కుల సంఘాలతో పాటు పలు రాజకీయ పార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జిల్లా చారిత్రక గుర్తింపును తొలగించారనే విమర్శలు వెల్లువెత్తాయి.గతంలో, చంద్రబాబు ప్రతిపక్ష నేత హోదాలో జిల్లాలో పర్యటించిన సందర్భంలో, తాము అధికారంలోకి వస్తే జిల్లా పేరును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. తాజాగా, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ కూడా ఈ అంశంపై ముఖ్యమంత్రికి లేఖ రాశారు. పేర్ల మార్పుపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని, ‘కడప’ అనే పదాన్ని తొలగించి కేవలం వైఎస్సార్ జిల్లాగా మార్చడాన్ని ఆయన తప్పుబట్టారు.ప్రజల నుంచి కూడా ఈ విషయమై పలు విజ్ఞప్తులు అందడంతో, రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ జిల్లా పేరును తిరిగి ‘వైఎస్సార్ కడప జిల్లా’గా మార్చాలనే స్పష్టమైన అభిప్రాయానికి వచ్చింది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఆమోదం అనంతరం తాజాగా అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# మాజీ మంత్రి కాకాణికి 14 రోజుల రిమాండ్



అమరావతి: క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ ఆరోపణల కేసులో అరెస్టయిన వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి నెల్లూరు జిల్లా వెంకటగిరి కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది.నెల్లూరు జిల్లా పరిధిలోని పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై పలు తీవ్రమైన అభియోగాలు నమోదయ్యాయి. క్వార్ట్జ్ ఖనిజాన్ని అక్రమంగా తవ్వడం, దాన్ని అక్రమంగా రవాణా చేయడం, నిబంధనలకు వ్యతిరేకంగా పేలుడు పదార్థాలు ఉపయోగించడం వంటి ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, ఈ అక్రమ మైనింగ్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నించిన స్థానిక గిరిజనులను బెదిరించారన్న ఆరోపణలు కూడా ఆయనపై ఉన్నాయి. ఈ కేసులో కాకాణిని ఏ4గా పోలీసులు పేర్కొన్నారు. కోర్టు రిమాండ్ విధించడంతో ఆయన్ను జైలుకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డిని బెంగళూరులో ఆంధ్రప్రదేశ్ పోలీసులు నిన్న అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అనంతరం ఈ ఉదయం ఆయన్ను నెల్లూరులోని జిల్లా పోలీసు శిక్షణా కేంద్రం నుంచి భారీ భద్రతా ఏర్పాట్ల నడుమ వెంకటగిరి కోర్టుకు తరలించారు. మొత్తం తొమ్మిది పోలీసు వాహనాల కాన్వాయ్‌తో, ప్రత్యేక పోలీసు బలగాల పహారాలో ఆయనను వెంకటగిరికి తీసుకొచ్చి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయమూర్తి, కాకాణికి జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ ఆదేశాలు ఇచ్చారు.

# ఇంకొల్లులో తెలుగుదేశం శ్రేణుల ఆనందోత్సాహం



**-పర్చూరు ఇంకొల్లు రోడ్డు నిధుల విడుదల పట్ల హర్షం**
**-సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి జనార్దన్ రెడ్డి,ఎమ్మెల్యే ఏలూరి చిత్రపటాలకు పాలాభిషేకం**
**-ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు తెలిపిన నేతలు: అభివృద్ధి సంక్షేమమే ఎమ్మెల్యే ఏలూరి లక్ష్యం**
**-మండల పార్టీ అధ్యక్షులు హనుమంతరావు, శ్రీహరి, శంసుద్దీన్**

రాయల్ జర్నలిజం(పర్చూరు) మే 26 : ఇంకొల్లు–పర్చూరు రహదారి నిర్మాణానికి రూ. 23.88 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. వైకాపా ఐదేళ్ల పాలనలో రహదారులు అభివృద్ధి, మరమ్మతులు లేక ప్రజలు వాహనదారులు నరకయాతన అనుభవించారని, కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత రహదారులకు మహర్దశ పట్టిందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ ప్రదర్శన నిర్వహించారు. కారంచేడు పర్చూరు ఇంకొల్లు మండలాల పరిధిలోని ఆయా గ్రామాల నేతలు సంబరాలు నిర్వహించారు. ఆయా ప్రాంతాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇంకొల్లు మండల కేంద్రానికి చేరుకొని వాహన శ్రేణిగా వంకాయలపాడు పూసపాడు బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రోడ్లు భవనాల శాఖ మాత్యులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఎమ్మెల్యే ఏలూరి నాయకత్వం వర్ధిల్లాలంటూ , అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, తిరుమల శెట్టి శ్రీహరి, షేక్ షంషుద్దీన్, బేతపూడి సురేష్ లు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో గ్రామీణ రహదారుల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్ల మరమ్మతులు ప్రయాణికుల కష్టాలకు చెక్ పెట్టారని పేర్కొన్నారు. వైసీపీ నేతల వక్రబుద్ధితో గత ఐదేళ్ళ ఇంకొల్లు పర్చూరు రహదారి అభివృద్ధికి నోచుకోలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ పాలనలో రహదారులకు మార్దశ పట్టుకుందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో మంజూరైన అనేక రహదారులను అభివృద్ధి పనులను వైసీపీ ప్రభుత్వం నిలిపి వేసిందని మండిపడ్డారు. కాంట్రాక్టర్ను వేధించి పనులు నిలిపివేసిన ఘనత వైసీపీ నేతలకే దక్కిందనన్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పట్టుబట్టి పర్చూరు ఇంకోల్లు రహదారి నిర్మాణానికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని పలుమార్లు కలిసి రోడ్డు దుస్థితిని వివరించారని పేర్కొన్నారు. రోడ్డు అస్తవ్యస్తంగా మారడంతో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రోడ్డుకు సంబంధించి వీడియోలు ఫోటోలను మంత్రికి అందించి తక్షణమే నిధులు మంజూరు చేయాలని విన్నవించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక చొరవతో ఈ రోడ్డుకు మోక్షం కలిగిందని నాయకులు పేర్కొన్నారు. ఆర్ అండ్ బి మంత్రి జనార్దన్ రెడ్డి,ఎమ్మెల్యే ఏలూరి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు బత్తుల శ్రీనివాసరావు, కాసిం, పేర్ని బాపయ్య, కర్రి శ్రీనివాసరావు, దండ శ్రీనివాసరావు,మార్కు, కరణం రమేష్, గోరంట్ల సురేష్, సతీష్,బండ్ల శ్రీనివాసరావు ,సాంబయ్య సీతారామయ్య, మీరావలి , చిలుకూరి శ్రీనివాసరావు, మస్తాన్ బాబా, వెంకట్రావు, రఘురాం, శ్రీనివాసరావు, భాస్కర్ ,రమాదేవి, కర్రీ నాగేంద్రమ్మ, వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి జీవనాడి బాపట్ల




రాయల్ జర్నలిజం(బాపట్ల) మే 26 : తెలుగుజాతి అస్తిత్వ సాధనలో బాపట్ల అద్వితీయమైన పాత్రను పోషించింది. తెలుగు వారికి ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలనే డిమాండ్ ఇక్కడే రూపుదిద్దుకుంది. ఆంధ్రుల స్వరాష్ట్ర వాంఛకు ఇక్కడే బీజం పడింది. 1913లో బాపట్లలో జరిగిన ప్రథమాంధ్ర మహాసభ నాలుగు దశాబ్దాల ఆంధ్రోద్యమానికి నాంది పలికింది. తెలుగువారి ఐక్యతకు అది వూతమిచ్చింది. టౌన్ హాల్ లో జరిగిన మహాసభలు భాషా ప్రయుక్త రాష్ట్ర వాదనకు శ్రీకారం చుట్టాయి.. ఈ విధంగా బాపట్ల సభలు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు పునాదిగా నిలిచాయి. 1926 లో అంధ్ర విశ్వవిద్యాలయ స్థాపనకు కూడా బాపట్లలోనే బీజం పడింది. ప్రథమాంధ్ర మహాసభ 112 వ వార్షికోత్సవ కార్యక్రమం. సోమవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో టౌన్ హాల్ లో ఘనంగా జరిగాయి. శతాబ్ది ఉత్సవాల స్థూపం వద్ద తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 'మా తెలుగు తల్లి'గేయాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంజీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి. దుర్గా ప్రసాదరావు, ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, జన విజ్ఞాన వేదిక నాయకులు కోట వేంకటేశ్వర రెడ్డి, న్యాయవాది జమ్రుద్ భాష విశ్రాంత ఆచార్యులు డా కె . విజయ కుమార్,నాయకులు గురజాల శ్రీనివాసరావు, కేశవులు, పనశాల, న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కడప మహానాడు కు 10 లక్షలు విరాళం అందించిన వేగేశన నరేంద్ర వర్మ



రాయల్ జర్నలిజం(బాపట్ల) మే 26 : కడప లో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ మహానాడు 2025 కి బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ 10 లక్షలు రూపాయలు విరాళాన్ని చెక్కు రూపంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు అందచేశారు. ఈ సందర్బంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ అధికారం లోకి వచ్చిన తర్వాత జరిగే మొట్ట మొదటి మహానాడు ని తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేస్తుందని అన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి కడపకు వచ్చే వారికి బస, భోజన ఏర్పాటు లో ?ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన తెలియచేశారు.

# లెప్రసీ రోగులకు జెఎస్ఎస్డబ్ల్యూ మినిస్ట్రీస్ మానవీయత




కాకినాడ, )మే 26: కుష్టువ్యాధి గ్రస్తులు (లెప్రసీ )వారికి నెలవారి సాయం అందించే సేవా సంస్థ జెఎస్ఎస్డబ్ల్యూ మినిస్ట్రీస్ ప్రతీ నెల నిత్యావసర వస్తువులు క్రమం తప్పకుండా అందిస్తోంది. కాకినాడలో సోమవారం సంస్థ వ్యవస్థాపకులు, ప్రెసిడెంట్ డాక్టర్ హానోక్ మే నెల కిట్లను లబ్ధిదారులకు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 370 మందికి ఈ సాయం చేశారు. బియ్యం, కిరాణా నిత్యావసరాలతో పాటు ప్రతి ఆరు నెలలకు ఇచ్చే ఎంసిఆర్%జ%శాండల్ చెప్పల్స్ (మైక్రో సెల్యూలార్ రబ్బర్ జోళ్ళు), డాక్టర్స్ సూచించిన వారికి వీల్ ఛైర్స్ పంపిణీ చేశారు. డాక్టర్ గ్లోరీ శాంత, డాక్టర్ జాకబ్ సుందర్లు వ్యాధి గ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా జెఎస్ఎస్డబ్ల్యూ మినిస్ట్రీస్ ప్రెసిడెంట్ డాక్టర్ హనోక్ మాట్లాడుతూ కాకినాడ, పెద్దాపురం, రామచంద్రపురం, బొమ్మూరు, పెద్ద బ్రహ్మ దేవం, కాలేరు, అనపర్తి, నిడదవోలు, తుని, ప్రాంతాలకు చెందిన లెప్రసీ రోగులకు మూడు దశాబ్దాలకు పైగా వైద్య, సామాజిక సేవలు అందిస్తున్నామన్నారు. కుష్ఠు వ్యాధి నివారణకు వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. సంస్థ ద్వారా వ్యాధి గ్రస్తుల అవసరాలు తీర్చేందుకు మరింత కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెఎస్ఎస్డబ్ల్యూ సిబ్బంది, కేడర్ పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 10,000 రూ. జరిమానా

**- మైనర్ బాలికకు రాష్ట్ర ప్రభుత్వ తరపున 6 లక్షల నగదు పరిహారం**
**- తీర్పు వెలువరించిన ప్రత్యేక ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కె. శైలజ**



రాయల్ జర్నలిజం(బాపట్ల) మే 26 : మహిళలు చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. 2023 సంవత్సరం నవంబర్ లో బాపట్ల జిల్లా వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో 9వ తరగతి చదువుతున్న బాలికపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10,000/- జరిమానా విధిస్తూ ప్రత్యేక ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కె. శైలజ సోమవారం తీర్పు వెలువరించినారు. బాపట్ల జిల్లా వేటపాలెం మండలం మరియు గ్రామంలో తన తల్లితండ్రులతో పాటు నివాసం వుంటూ స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 9 వతరగతి చదువుకుంటున్న 13 సంవత్సరాల మైనర్ బాలికను వారి ఇంటి సమీపంలో వుండే ముద్దాయి తిరుమలశెట్టి వెంకటేశ్వర్లు తండ్రి కోటయ్య, వయస్సు 65 సం.లు మాయ మాటలతో లోబరుచుకొని అత్యాచారానికి పాల్పడ్డాడు. ముద్దాయి నిర్వహిస్తున్న సిమెంట్ రాళ్ళ తయారీ ప్రదేశంలో ఆడుకోవడానికి వెళ్ళే మైనర్ బాలిక పై పలుమార్లు అత్యాచారంకు పాల్పడ్డాడు. ఎవరికైనా చెపితే చంపేస్తాను అని బెదిరించడంతో జరుగుతున్న దారుణం గురించి ఎవ్వరికీ చెప్పలేదు. బాలిక కడుపునొప్పితో బాధపడుతుండడంతో ఆమె తల్లి స్థానిక ప్రవేటు ఆసుపత్రిలో చూపించగా ఆమె గర్భవతి అని తెలిసింది. జీజీహెచ్ గుంటూరు ఆసుపత్రికి తీసుకుని వెళ్ళి చెక్ అప్ చేయించి గర్భవతి అని నిర్ధారించుకుని జరిగిన ఘటన గురించి తెలుసుకుని 2023 నవంబర్ 17 న తగు చర్య నిమిత్తం బాలిక తల్లి ఇచ్చిన రిపోర్ట్ మేరకు అప్పటి వేటపాలెం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ జి.సురేష్ పలు సెక్షన్ లతో పోక్సో గా కేసు నమోదు చేసినారు. కేసు విచారణ అధికారి అయిన అప్పటి చీరాల డిఎస్పీ ఎస్. ప్రసాద రావు నేర స్థలాన్ని సందర్శించి, ప్రత్యేక్ష సాక్షులను విచారించి భౌతిక సాక్ష్యధారాలను సేకరించి ముద్దాయిలు నేరం చేసినట్లు తగిన సాక్షాదారాలతో నిరూపించి 2023వ సంవత్సరం నవంబరు 18 వ తేదిన ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. తదుపరి నిపుణుల నివేదికను పొందుపరిచి సంబంధిత న్యాయ స్థానంలో 2024 వ సంవత్సరం ఆగస్టు నెల మూడవ తేదిన చార్జ్ షీట్ ఫైల్ చేసినారు. ప్రత్యేక ఒంగోలు ఫోక్సో కోర్ట్ లో కేసు విచారణకు రాగ, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, చీరాల డిఎస్పీ ఎమ్.డి.మోయిన్ పర్యవేక్షణలో చీరాల రూరల్ సీఐ పి.శేషగిరిరావు, వేటపాలెం ఎస్.ఐ వెంకటేశ్వర్లు, కోర్ట్ లైజనింగ్ ఏఎస్ఐ స్వామి, కోర్టు కానిస్టేబుల్ కరిముల్లాలు సాక్షులు సరైన రీతిలో నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి సరైన సమయంలో కోర్టుకు హాజరు పరిచారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.శ్రీనివాసరావు కోర్టులో వాదోపవాదాలు వినిపించి నిందితులపై మోపబడిన నేరాన్ని తగిన సాక్షాదారాలతో నిరూపించారు. వాదోపవాదనలు విన్న ప్రత్యేక ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కె. శైలజ ముద్దాయికి 20 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు రూ.10,000/-, జరిమానా విధిస్తు సోమవారం తీర్పు వెలువరించారు. మైనర్ బాలికకు రాష్ట్ర ప్రభుత్వ తరపున 6 లక్షల నగదు పరిహారం చెల్లించే విధంగా ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ బాలికలపై, మహిళల మీద నేరం జరిగితే వేగంగా దర్యాప్తు చేసి నిర్ణీత గడువులోపు సంబంధిత కోర్ట్ లలో ఛార్జ్ షీట్ దాఖలు చేసి, కోర్ట్ లో జరుగుతున్న విచారణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ, సాక్షులకు తగిన రీతిలో భయం లేకుండా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇవ్వడం వలనే కేసులలో నిందితులకు శిక్షలు పడుతున్నాయన్నారు. మహిళలపై జరిగే నేరాల మీద ప్రత్యేక దృష్టి సారించి కోర్టు ట్రైల్ మానిటరింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అందువల్లనే ఏ కేసులోను ముద్దాయి తప్పించుకొనే ఆస్కారం లేకుండా బలమైన సాక్షాలను న్యాయస్థానం ముందు ఉంచగలుగుతున్నామన్నారు. మహిళల మీద బాలికల మీద చెడు ఉద్దేశంతో ప్రవర్తించేవారిని ఉపేక్షించేది లేదని తెలిపారు. ప్రత్యేక ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి వెలువరించిన తీర్పు నిదర్శనమని పేర్కొన్నారు. కేసు దర్యాప్తు వేగవంతంగా చేసి, ముద్దాయిని అరెస్ట్ చేసి, భౌతిక సాక్షాదారాలను కోర్టు వారికి సమర్పించి, ప్రత్యేక ఫోక్సో కోర్ట్ లో వేగవంతంగా ట్రయిల్ జరిగేవిధంగా పర్యవేక్షించుకుంటూ నేరం జరిగిన 18 నెలలోపే ముద్దాయికి కఠిన



కారాగార శిక్ష పడేలా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులను, కోర్ట్ మానిటరింగ్ సిబ్బంది మరియు పీపీని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## అర్ధాంతరం గా నిలిపివేసిన మెడికల్ కాలేజీ ని..

# వెంటనే ప్రభుత్వ నిధులతో ప్రారంభించాలి: డాక్టర్ గుదే రాజారావు




రాయల్ జర్నలిజం(బాపట్ల) మే 26: గత ప్రభుత్వం బాపట్ల లో ప్రారంభించిన మెడికల్ కాలేజీ నిర్మాణం కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మెడికల్ కాలేజీ నిర్మాణం పనులు అర్ధాంతరంగా నిలుపుదల చేయటం ఎంతో దారుణమని, మెడికల్ కాలేజీను ప్రభుత్వ నిధులతో తిరిగి ప్రారంభించాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అర్జీ ఇవ్వటం జరిగిందని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గుదే రాజారావు మాట్లాడుతూ బాపట్ల లో ప్రారంభించిన మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తయితే జిల్లా ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, రావాలంటే మెడికల్ కాలేజీ నిర్మాణం తోనే సాధ్యం అని బహుజన సమాజ్ పార్టీ కోరుకుంటుందన్నారు. పబ్లిక్, ప్రైవేటు, పార్ట్నర్షిప్,(పీపీపీ )పద్ధతిలో కాకుండా ప్రభుత్వ నిధులతోనే మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేయాలని ప్రజలు మరియు బహుజన సమాజ్ పార్టీ కోరుకుంటుందన్నారు. ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం లేకుండా, కార్పొరేట్ వ్యవస్థలకు అప్పగించకుండా ప్రభుత్వ నిధులతోనే మెడికల్ కాలేజ్ నిర్మించాలని వారు కోరారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ నిధులతో మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులు ప్రారంభం జరిగి0దని, జిల్లా ప్రజల ఆరోగ్య భద్రతకు, వైద్య విద్యార్థులకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ హాస్పిటల్ నిర్మాణం ఎంతగానో దహదపడుతు0దని, మెడికల్ విద్యార్థులకు శిక్షణ, పరిశోధన అవకాశాలు పెరుగతమేకాకుండా ఉద్యోగ అవకాశాలు పెరిగి, స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి ఆయన కొనియాడారు. ప్రభుత్వం నుండి నిధులు హెచ్చించి, ప్రభుత్వ నిధులతో నే హాస్పిటల్ నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని తమరి ద్వారా కూటమి ప్రభుత్వానికి తెలియజే యాలని బహుజన్ సమాజ్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు



డాక్టర్ గడ్డం ఏలియా, పాలపర్తి సంతమ్మ, నల్లమోతు సామెల్ జాన్సన్, పునుగుపాటి ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# యోగా పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలి

భీమవరం మే 26 : యోగాంధ్ర



ప్రచారంలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగా పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారుజూన్ 21న నిర్వహించనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర ప్రచారం – యోగా పోటీ ప్రణాళిక" %–% 2025 ను రూపొందించిందని దీనికి అనుగుణంగా కార్యాచరణ పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. మే 21 నుండి జూన్ 21 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామం, వార్డు, మండలం, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో యోగా పోటీలను పోటీలను పాల్గొనదలచిన విద్యార్థులు, ప్రజలు సంబంధిత గ్రామ, వార్డు సచివాలయములో యోగాంధ్ర యాప్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. పురుషులు మరియు మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించ బడతాయని తెలియజేశారు. మూడు విభాగాలలో పోటీలు నిర్వహించబడతాయన్నారు. జూనియర్ 10 – 18 సంవత్సరాలు, యంగ్ 19 – 35 సంవత్సరాలు, సీనియర్ 35 సంవత్సరాలు మరియు అంతకంటే పైబడి మూడు గ్రూపులుగా విభజించి పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలు వ్యక్తిగత కేటగిరిలో, గ్రూప్ కేటగిరీలో నిర్వహిస్తారు అన్నారు. వ్యక్తిగత, సమూహ ప్రదర్శనలో. ఆసన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలలో ప్రదర్శన, సూర్య నమస్కార సవాలు, ప్రాణాయామ ప్రదర్శన, ధ్యాన ఓర్పు సమూహ ప్రదర్శన, సింక్రనైజేడ్ సమూహ యోగా, మిక్సడ్ ఏజ్ సమూహ యోగా కేటగిరీలు కళాత్మక యోగా పోటీలు, యోగా పాటలు, యోగా పెయింటింగ్, యోగా స్కిట్ మరియు రోల్ ప్లే నాలెడ్జ్ బేస్డ్ పోటీలు, యోగా క్విజ్, యోగా పోస్టర్, యోగా నినాదం, యోగా వ్యాసం కేటగిరీలు, యోగా షార్ట్ ఫిల్మ్, యోగా ఫోటోగ్రఫీ ఈ పోటీ 25 రోజుల షెడ్యూల్‌లో నాలుగు స్థాయిలలో జరగనున్నాయి.గ్రామం, వార్డు స్థాయిలో మే 26 నుండి మే 30, 2025 వరకు – : అందరికీ యోగా థీమ్ తో గ్రాస్‌రూట్స్ వెల్నెస్, మండల స్థాయిలో జూన్ 2 %–% జూన్ 7, 2025 వరకు యోగా ద్వారా ఐక్యత – కమ్యూనిటీలను అనుసంధానించడం థీమ్ తో, జిల్లా స్థాయిలో జూన్ 9 – జూన్ 14, 2025 %–% : యోగా మరియు యువత %–%ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడం థీమ్ తో నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర గ్రాండ్ ఫినాలే జూన్ 16 – జూన్ 18, 2025 %–% థీమ్: యోగాంధ్ర%–% ఆంధ్రా గ్లోబల్ యోగా షోకేస్. ఇందుకు సంబంధించిన మార్గ నిర్దేశాలు యోగాంధ్ర యాప్ నందు పొందుపరచడం జరిగిందని, ఎవరైనా ఆశక్తి కలిగిన అభ్యర్థులు సంబంధిత గ్రామవార్డు సచివాలయమును సంప్రదించి, యోగాంధ్ర యాప్ నందు రిజిష్టర్ చేసుకొవాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

# స్వయం సహాయక గ్రూపుల నుండి లోన్ రికవరీ బాధ్యత మాదే...

## జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి బ్యాంకర్లకు బరోసా



రాయల్ జర్నలిజం(బాపట్ల) మే 26 : ప్రధానమంత్రి సూర్య ఘర్ ముప్త్ బిజ్లీ యోజన పథకము అమలులో స్వయం సహాయక గ్రూపులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి బ్యాంకర్లకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బ్యాంకులతో సమీక్ష నిర్వహించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముప్త్ బిజ్లీ యోజన లక్ష్యాలను పూర్తి చేయుటకు బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. దిగువ మరియు మధ్య తరగతి నివాస వినియోగదారుల ప్రయోజనం కోసం ఈ పథకమును 13 ఫిబ్రవరి 2024 న భారత ప్రధాని ప్రవేశ పెట్టారని ఆయన తెలిపారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 75 వేల 021 కోట్ల రూపాయలు నిధులు కేటాయించారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 2 కిలో వాట్స్ చొప్పున ఉచితంగా సోలార్ సిస్టం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వీరి ఇంటిపై సోలార్ సిస్టం ఏర్పాటుకు సంబంధించి స్థలం ఇచ్చినందుకు వారికి గవర్నమెంట్ కొంత మొత్తం చెల్లిస్తుందని ఆయన తెలిపారు. ఈ పథకాన్ని రాష్ట్ర మొత్తం అమలు చేయుటకు ముఖ్యమంత్రి లక్ష్యాలను నిర్దేశించారని ఆయన తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 10 వేల కుటుంబాలకు సోలార్ సిస్టం ఏర్పాటు చేయాలని నిర్దేశించారన్నారు. బాపట్ల జిల్లాకు 60 వేల కుటుంబాలకు సోలార్ సిస్టం ఏర్పాటు చేయుటకు నిర్దేశించారని ఆయన తెలిపారు. వీటిని 2027 సంవత్సరం నాటికి పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో డిసెంబర్ నాటికి 47 వేల కనెక్షన్లు ఏర్పాటుకు లక్ష్యాలను నిర్దేశించడమైనదని తెలిపారు. జిల్లాలో ఈ లక్ష్యాలను చేరుకోవడానికి స్వయం సహాయక గ్రూపు సభ్యుల కుటుంబాలకు సోలార్ సిస్టం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడమైనదని ఆయన అన్నారు. ప్రతి ఇంటికి 3 కిలో వాట్ సోలార్ ప్లేట్లు అమర్చుటకు నిర్ణయించడమైనదని ఆయన తెలిపారు. ఈ సోలార్ ప్లేట్ల అమర్చుటకు మొత్తం 2 లక్షల పదివేలు ఖర్చు అవుతుందని, అందులో 78 వేల రూపాయలు సబ్సిడీ కింద వస్తుందని, ఇందుకు లబ్ధిదారులు 20 వేలు చెల్లించాలని ఆయన తెలిపారు. ఇవి పోను బ్యాంకర్లు లోన్ కింద లక్ష 2 వేలు రుణం మంజూరు చేయాలన్నారు. ఈ పథకం కు సంబంధించి ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ మొదలు పెట్టడం జరిగిందన్నారు. దరఖాస్తు దారులు చెల్లించవలసిన 20 వేల రూపాయలను చెల్లించుటకు చర్యలు తీసుకోవడమైనదని ఆయన తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు వచ్చిన తరువాత వాటిని తిరస్కరించకుండా లోన్లు మంజూరు చేయాలని ఆయన బ్యాంకర్స్ కు సూచించారు. స్వయం సహాయక గ్రూపుల నుండి లోన్ రికవరీ మొత్తం చెల్లించే బాధ్యత మాదేనని ఆయన బ్యాంకులకు భరోసా ఇచ్చారు. లోన్ మంజూరు విషయంలో బ్యాంకు సిబ్బందికి సూచనలు చేయాలని ఆయన బ్యాంకర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె శ్రీనివాసరావు, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్. ఈ ఆంజనేయులు, ఎల్ డి యం శివకృష్ణ, బ్యాంకు మేనేజర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో ఆయుష్‌ను.. గత సర్కార్ నిర్లక్ష్యం చేసింది

**అమరావతి,:**

ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వం ఆయుష్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్. ఆ మేరకు ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక ఆయుష్‌ను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుకనుగుణంగా కార్యాచరణ ప్రణాళికనూ సిద్ధం చేశామన్నారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల్ని ఆకర్షించడంతో పాటు వారికి మెరుగైన ఆరోగ్యాన్ని అందించేందుకు కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పర్యాటక విధానానికి రూపకల్పన చేసిందని ఆయన చెప్పారు. కేంద్ర పర్యాటక శాఖతో నిరంతరం కూటమి ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోందన్నారు.




ఆయుష్ మంత్రిత్వ శాఖ సోమవారం చెన్నయ్ లో నిర్వహించిన దక్షిణాది రాష్ట్రాల మంత్రులు, అధికారుల రెండవ ఆయుష్ సదస్సులో ఆయన పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఆయుష్ ఆధారిత ఆరోగ్య పర్యాటకాన్ని ప్రచారం చేసేందుకు ఆయుష్ మంత్రిత్వ శాఖ చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా గతేడాది సెప్టెంబరులో ముంబయిలో మొదటి సదస్సును నిర్వహించింది. సోమవారం నాడు చెన్నైయ్ లో జరిగిన రెండవ సదస్సులో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో మహానంది, బెలుం గుహల వంటి పర్యాటక కేంద్రాలతో పాటు సుదీర్ఘమైన సముద్ర తీరం కూడా ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాలన్నింటికీ సముద్ర తీరం వున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకించి 960 కిలో మీటర్ల సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉందన్నారు. దీంతో పాటు అత్యంత సుందరమైన బీచ్ లు కూడా ఏపీలో పర్యాటకులను ఆకర్షిస్తున్నాయన్నారు. దీన్ని ద్రుష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం కొత్త పర్యాటక విధానాన్ని రూపొందించిందన్నారు. ఈ కొత్త విధానంలో ఆయుష్ వెల్నెస్ వంటి అంశాలను సమ్మిళితం చేశామన్నారు. రాష్ట్రంలో పర్యాటకులను యాత్రా స్థలాలకన్నా మిన్నగా పర్యాటక కేంద్రాలు ఆకర్షిస్తున్నాయన్నారు. రాష్ట్ర పర్యటనకొచ్చే వారిలో దేశీయ పర్యాటకులతో పాటు అంతర్జాతీయ పర్యాటకులు కూడా అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో యాత్రా స్థలాలతో పాటు పర్యాటక కేంద్రాలను కూడా విస్తరించి అక్కడ పర్యాటకుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన ఆయుష్ వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని మంత్రి చెప్పారు. అంతర్జాతీయ పర్యాటకుల్ని ఆకర్షించేందుకు కేంద్ర ప్రభుత్వ పథకం కింద ఖతార్ ప్రభుత్వంతో కలిసి గ్లోబల్ మెడిసిటీని పీపీపీ విధానంలో నెలకొల్పనున్నామన్నారు. ఇందులో ఆధునిక వైద్యం, ఆయుష్ సౌకర్యాల్ని అందిస్తూ మాల్ వంటి రిక్రియేషన్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం 200 నుండి 400 ఎకరాల స్థలాన్ని రాజధాని అమరావతి ప్రాంతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేటాయించారన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఆయుష్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందనీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక మంత్రిగా తాను రూ. 83 కోట్ల మేర నిధుల్ని కేంద్రం నుంచి పాత స్టేట్ యానువల్ ప్లాన్ కింద ఏపీకి తీసుకొచ్చానన్నారు. గత ఐదేళ్లలో నేషనల్ ఆయుష్ మిషన్ కింద కేవలం రూ.38 కోట్లు మాత్రమే నిధుల్ని తీసుకొచ్చారన్నారు. కొత్త స్టేట్ యానువల్ ప్లాన్ కింద రూ.150 కోట్లు కావాలని గత నెలలో ఢిల్లీ వెళ్లినప్పుడు ప్రతిపాదించగా, అందుకు కేంద్రం సానుకూలంగా స్పందించిందని మంత్రి సత్యకుమార్ చెప్పారు. స్టేట్ యాన్యువల్ ప్లాన్ కింద ఆయుర్వేద ఆసుపత్రుల్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసుకునేందుకు వీలవుతుందన్నారు. ఏపీలో 58 హెల్త్ వెల్నెస్ సెంటర్లున్నాయన్నారు. రాష్ట్రంలోని 128 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో 89 మందిర్ లు ఎన్‌బిహెచ్ అక్రిడేషన్ పొందాయని, మిగతా వాటికి కూడా ఎన్ఎబిహెచ్ అక్రిటేషన్ పొందేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో యోగా ట్యూటర్లు ఉన్నారన్నారు. ప్రతి ఆరోగ్య మందిరంలోనూ ఆయుష్ విధానంలో వైద్యానికి సంబంధించిన అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో వుంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని మంత్రి సత్యకుమార్ చెప్పారు. ఆరోగ్య విలువలు మరియు వెల్నెస్ పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ఆయుష్, టూరిజం మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా ఆయుష్ వీసాను ప్రవేశపెట్టడమే కాకుండా, ఈ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పలు కార్యక్రమాల్ని చేపట్టాయన్నారు. రాష్ట్రంలోని అన్ని టూరిస్ట్ ప్రదేశాల్లో హెల్త్ వెల్నెన్ సెంటర్లను విస్తరించనున్నామని, గుర్తింపు పొందిన ఆసుపత్రుల వివరాలతో పాటు ఆయుష్ సౌకర్యాల్ని తెలుసుకునేందుకు గాను పోర్టల్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేంద్ర ఆయుష్ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్, దక్షిణాదిలోని తమిళనాడు, కేరళ, కర్నాటక, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఆరోగ్య శాఖా మంత్రులు, అధికారులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# పొగాకు కొనుగోలు సమస్యల పరిష్కారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చెయ్యండి: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మే 26 : బ్లాక్ బర్లీ పొగాకు పంటను కంపెనీలు వేగంగా కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సంక్షేమ పథకాల అమలు తీరు, అభివృద్ధి కార్యక్రమాలపై సోమవారం స్థానిక పిజిఆర్ఎస్ హాలులో జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. పొగాకు కొనుగోలులో సమస్యల పరిష్కారం కొరకు పర్చూరులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పొగాకు రైతుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు సంక్షోభంలో ఉన్నందున ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పొగాకు కొనుగోలుపై ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పొగాకు కొనుగోలు తర్వాత పంట నిల్వ చేయడానికి అవసరమైన గోదాములు గుర్తించి, సిద్ధంగా ఉంచాలన్నారు. పొగాకు కొనుగోలు ముగిసే వరకు పొగాకు కంపెనీల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో వీడియో, టెలి కాన్ఫరెన్స్ లు నిరంతరాయంగా నిర్వహిస్తామన్నారు. మంత్రి సమక్షంలో జరిగిన ఒప్పందాల మేరకు పొగాకు కొనుగోలులు జరగాలన్నారు. అలాగే ధాన్యం సేకరణ వేగం పంజుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 33,200 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరగ్గా, ఇంకా 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాల్సి ఉందన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలలో భాగంగా ఈనెల 27వ తేదీన బాపట్లలోని భావపురి మందిరం ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై జిల్లా స్థాయి కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. జిల్లా అధికారులు, వారి సిబ్బంది మొత్తం హాజరు కావాలన్నారు. అదే మాదిరిగా ఈనెల 31వ తేదీన సూర్యలంక సమీపంలోని అటవీ శాఖ నగర వనంలో భారీ స్థాయిలో యోగాసనాల కార్యక్రమం జరపాలన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా లబ్ధిదారులకు నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమంపై మాట్లాడారు. అవాంతరాలు ఏర్పడకుండా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలు, ధ్రువీకరణ పత్రాలు సేకరించాలన్నారు. ఐ వి ఆర్ యస్ ఫిర్యాదులపై అధికారులు తక్షణమే విచారణ జరపాలన్నారు. 16 రకాల ప్రభుత్వ సేవల గురించి ప్రజల స్పందనపై అధికారులు దృష్టి సారించాలన్నారు. జూన్ 22వ తేదీ తర్వాత గ్రామీణ ప్రాంతాలలోని రహదారుల వెంట చెత్త కనిపించరాదన్నారు. ప్లాస్టిక్ విక్రయాలు, వినియోగంపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి: జెసి రాహుల్ మీనా

కాకినాడమే 26: అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలకు అవకాశం ఉన్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి జాయింటు కలెక్టరు రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు.కలెక్టరు కార్యాలయంలోని వివేకానంద సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మే 27వ తేదీ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నందున దీని ప్రభావంతో కోస్తా జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల యాజమాన్య సంస్థ తెలియజేసిందని, ఈ నేపథ్యంలో అన్ని శాఖల జిల్లా అధికారులు,అన్ని మండలాల తహశీల్దార్లు ప్రత్యేక అధికారులు అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టరు ఆదేశించారు. అల్పపీడన ప్రభావంతో 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచే అవకాశం ఉందని, పలుచోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించిన దృష్ట్యా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అన్ని మండలాలు డివిజన్ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సంబంధత శాఖల తుపాను ముందు తీసుకోవలసిన చర్యలు, తుపాను సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల తమ శాఖలు సమీక్షించుకొని సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఇటువంటి విపత్తు సంభవించిన ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా, అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టరు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు,హౌసింగ్ పీడీ ఎన్ వి వి సత్యనారాయణ, సిపిఓ త్రినాథ్,ఆస్పత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీధర్,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# రాష్ట్రంలో మరో భారీ పరిశ్రమ ఏర్పాటుకు సబ్ కమిటీ ఆమోదం.. 5 వేల ఉద్యోగాల కల్పనకు గ్రీన్ సిగ్నల్!

హైదరాబాద్: తెలంగాణలో ఉపాధిని కల్పించే పరిశ్రమలను ప్రోత్సహించడమే లక్ష్యంగా.. ఇన్వెస్ట్మెంట్లను ఆకర్షించేందుకు ప్రభుత్వం ప్రతీవారమూ ప్రత్యేక కసరత్తు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు ప్రతి శనివారం ఇండస్ట్రియల్, ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. పరిశ్రమల ద్వారా వచ్చిన పెట్టుబడులు రాష్ట్ర యువతకు ఉపాధిని, ప్రభుత్వానికి ఆదాయాన్ని అందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన సబ్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నట్టు తెలుస్తోంది.ఈ సమావేశానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఇప్పటికే చేసుకున్న ఎంవోయూల అమలు, కొత్త పరిశ్రమల స్థాపనపై విస్తృతంగా చర్చ జరిగింది.ఈ సమావేశం సందర్భంగా తెలంగాణలో ఉపాధిని కల్పించే పరిశ్రమలను ప్రోత్సహించడంపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఒక ప్రధాన పరిశ్రమ స్థాపనతో అనుబంధంగా మరిన్ని చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వస్తాయని వాటిపై దృష్టిపెట్టి వేగంగా ఆచరణలోకి తీసుకురావాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ఇవి రాష్ట్రానికి ఉపాధి, ఆదాయంతో పాటు వ్యూహాత్మక ప్రాధాన్యతను కలిగిస్తాయని ఆయన వివరించారు. ఆదాయం, ఉద్యోగావకాశాలు అందించే పరిశ్రమలు రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా నిరోధించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

## పెన్నా నది వద్దకు వెళ్లిన స్థానికులు.. కనిపించింది చూసి సంభ్రమాశ్చర్యం



నెల్లూరు : జిల్లాలో అరుదైన ఘటన వెలుగుచూసింది. జొన్నవాడ కామాక్షితాయి టెంపుల్ సమీపంలోని పెన్నా నదిలో అమ్మవారి విగ్రహం బయటపడింది. సరిగ్గా కామాక్షితాయి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సమయంలోనే నదిలో అమ్మవారి విగ్రహం బయటపడటంతో భక్తులు తన్మయత్వానికి లోనయ్యారు. స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి వచ్చి.. శక్తి స్వరూపినిగా ఉన్న అమ్మవారి రూపాన్ని చూసి పూజలు నిర్వహిస్తున్నారు. విగ్రహాన్ని దర్శించుకుని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అమ్మవారి విగ్రహం ఎక్కడి నుంచైనా కొట్టుకువచ్చిందా అన్నది తెలియాల్సి ఉంది.నెల్లూరు జిల్లాలో జొన్నవాడ శ్రీ మల్లికార్జున స్వామి, కామాక్షితాయి అమ్మవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. తాజాగా భక్తుల కోలాహలం మధ్య అమ్మవారి రథోత్సవం నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో క్షేత్రం కిటకిటలాడింది. జొన్నవాడ గ్రామ వీధుల్లో రథం లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు.కాగా గత ఏడాది సెప్టెంబర్ నెలలో అల్లూరి జిల్లాలో బంగారు వర్ణపు విగ్రహం వాగు ఉధృతిలో కొట్టుకువచ్చింది. ఇసుక మేటలో భక్తులకు అభయం ఇస్తున్నట్లుగా నిలబడి ఉన్న స్వామి విగ్రహాన్ని చూసిన భక్తులు సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు.

## బిస్కెట్ కోసమని వెళ్లి కరెంట్ షాక్‌తో బాలుడు మృతి.. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తల్లి!

అమరావతి : షాప్‌కు వెళ్లి బిస్కెస్ కొనుక్కొని తిరిగి వస్తుండగా కరెంట్ షాక్ గురై ఎనిదేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన విజయవాడలోని గొల్లపాలెంలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెలితే.. స్థానికంగా నివాసం ఉంటున్న 8 ఏళ్ల బాలుడు మానస్ బిస్కెట్ కొనుక్కుందామని ఇంటి నుంచి గొల్లపాలెం గట్టుకు వచ్చాడు. అక్కడ కస్తూరిబాయ్ ఆశ్రమం వద్ద ఉన్న బడ్డీ కొట్టులో బిస్కెట్లు కొనుగోలు చేసే తిరిగి వచ్చే సమయంలోనే పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని తగలడంతో ఒక్కసారిగా కరెంట్ షాక్‌కు గురయ్యాడు. అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు.అయితే, బాలుడు కరెంట్ స్తంభం పక్కన పడిపోయి ఉండడాన్ని గమనించిన స్థానికులు, అక్కడికి చేరుకొని మానస్ హుటాహుటిన స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ మానస్ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. వైద్యులు ఈ విషయాన్ని అ బాలుడి తల్లిదండ్రులకు తెలియజేశారు. బాలుడి మరణ వార్త విన్న తల్లి దండ్రలు ఒక్క సారిగా షాక్ అయ్యారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న తన కొడుకు బిస్కెట్ కోసమని వెళ్లి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో కన్నిమున్నీరుగ విలపిస్తున్నారు. ఆ తల్లి రోధన చూసి స్థానిక జనం కూడా కంటతడి పెట్టుకున్నారు. ఇక ఈ ఘటనపై కేసు నమోదు చేసకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## దారితప్పి జనావాసాల్లోకి వచ్చిన అడవి జంతువు.. జనాలు సెల్ఫీల కోసం ఎగబడగా..



అమరావతి : ప్రస్తుత రోజుల్లో టెక్నాలజీతో పాటు కాలుష్యం కూడా పెరుగుతూనే ఉంది. పట్టణాభివృద్ధి పేరుతో చెట్లను నరుకుతూ పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారు. దీంతో గాలిలో ఆక్సిజన్ శాతం తగ్గి ప్రజలకు ముప్పుగా మారుతుంది. మరోవైపు భవననిర్మాణాల కోసం అడవులు నరకడంతో అభయారణ్యంలో ఉండే మూగజీవులకు నిలువనీడ లేక జనావాసాల్లోకి వస్తున్నాయి. తాజాగా ఇలాంటి ఘటనే టనే భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో వెలుగు చూసింది.వివరాలలోకి వెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అటవీ ప్రాంతం ఎక్కువగా ఉంటుంది. దీనిపై ఆధారపడి గిరిజనులు ,ఆదివాసీలు ,గుత్తికోయలు జీవనం సాగిస్తూ ఉంటారు. ఇక ఈ జిల్లాలోని అడవి సమీప ప్రాంతాలైన సత్తుపల్లి ,అశ్వారావుపేటలో అటవీ జంతువులు ఆహారం, నీళ్ళ కోసం వెతుక్కుంటూ దారి తప్పి తరచూ జనావాసాల మధ్యలోకి వస్తుంటాయి. ఇలానే అశ్వారావుపేట పట్టణంలో ఓ చుక్కల దుప్పి ప్రత్యక్షమైంది. దాన్ని చూసిన జనాలు పట్టుకోవడానికి ప్రయత్నించారు. దానితో సెల్ఫీలు దిగేందుకు వెంట పడ్డారు.దీంతో భయపడిపోయిన చుక్కల దుప్పి వారిని పట్టణం మొత్తం పరిగెత్తించింది. ఈ విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు దానికేదైన ప్రమాదం జరుగుతుందేమోనని గ్రహించి. వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని దాన్ని పట్టుకునేందుకు ప్రయత్నించారు. కానీ అది వాళ్లకు చిక్కకుండా అల్లిగూడెం అటవీ ప్రాంతానికి వెళ్లింది. దీంతో ఫారెస్ట్ సిబ్బంది దుప్పిని అటునుంచటే అడవిలోకి పంపే ఏర్పాట్లు చేస్తున్నారు.

## అమ్మబాబోయ్.. శరీరంలో ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా..? మీ కిడ్నీలు డేంజర్‌లో ఉన్నట్లే..

అమరావతి :మన శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు ఒకటి.. శరీరం నుండి వ్యర్థ పదార్థాలను తొలగించడంలో మూత్రపిండాలు ముఖ్యమైన పనిని నిర్వహిస్తాయి. మూత్రపిండాలలో సమస్య ఉంటే, మొత్తం శరీరం ప్రభావితమవుతుంది. ఇవి కిడ్నీ బీన్ ఆకారంలో ఉంటాయి.. రెండు కిడ్నీల పరిమాణం పిడికిలికి సమానం.. అవి నడుములో పక్కటెముకల క్రింద ఉంటాయి.. మూత్రపిండాలు అనేక విధులను నిర్వహిస్తాయి. వాటి ముఖ్యమైన విధులు రక్తాన్ని ఫిల్టర్ చేయడం.. విషాన్ని తొలగించడం. మూత్రపిండాలు శరీరం నుంచి వ్యర్థ పదార్థాలను మూత్రం ద్వారా తొలగిస్తాయి. మూత్రపిండాలలో సమస్య ఉన్నప్పుడు, ఈ విధులు దెబ్బతింటాయి.. ఇది మొత్తం శరీరాన్ని ప్రభావితం చేస్తుంది. ప్రతి ఒక్కరి శరీరంలో రెండు కిడ్నీలు ఉంటాయి.. కానీ కొంతమంది శరీరంలో ఒకే ఒక కిడ్నీ ఉంటుంది.. అది సరిగ్గా పనిచేస్తే జీవితంలో ఎటువంటి సమస్య ఉండదంటున్నారు వైద్య నిపుణులు.. మూత్రపిండ వైఫల్యం ప్రారంభంలోనే కొన్ని లక్షణాలు బయటపడతాయి.. కానీ వాటిని విస్మరిస్తారు. తరచుగా ఆ లక్షణాలు చాలా తేలికపాటివి. 60 నుండి 80 శాతం మూత్రపిండాలు దెబ్బతిన్నప్పుడు తీవ్రమైన లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. మూత్రపిండ వైఫల్యం ప్రారంభంలో మూడు ప్రధాన లక్షణాలు బయటపడతాయి.. వీటిని గుర్తించి చికిత్స ప్రారంభించాలి. మూత్రపిండాలలో సమస్య ఉన్నప్పుడు, కొన్నిసార్లు లక్షణాలు ఎక్కువ కాలం కనిపించవు.. మూత్రపిండాల పనితీరు ప్రభావితమైతే దాని ప్రభావం మొత్తం శరీరంపై కనిపించడం ప్రారంభమవుతుంది. కొన్నిసార్లు దాని ప్రభావం చర్మం నుండి గుండె వరకు కూడా కనిపిస్తుంది. కొన్నిసార్లు ఈ లక్షణాలు చాలా తేలికగా ఉంటాయి.. వాటిని గుర్తించడం సాధ్యం కాదు. కొన్నిసార్లు తేలికపాటి లక్షణాలను కూడా విస్మరిస్తారు. లక్షణాలు తీవ్రంగా ఉన్నప్పుడు మాత్రమే రోగులు చికిత్స తీసుకుంటారు. మూత్రపిండాల వైఫల్యాన్ని ముందుగానే గుర్తిస్తే, చికిత్స సులభం అవుతుంది.. ఆలస్యంగా గుర్తిస్తే, అది ప్రాణాంతకం కావచ్చు.

ఇవే ప్రారంభ లక్షణాలు..

మూత్రపిండ వైఫల్యం ప్రారంభంలో కొన్ని లక్షణాలు బయటపడతాయి.. వీటిని తరచుగా నిర్లక్ష్యం చేస్తారు. ఈ లక్షణాలలో మొదటగా మూత్ర నమూనాలలో మార్పులు ఉంటాయి. దీనితో పాటు, ఎల్లప్పుడూ అలసిపోయినట్లు అనిపించడం కూడా మూత్రపిండాల వైఫల్యం ప్రారంభ లక్షణాలలో ఒకటి. మూత్రపిండ వైఫల్యం ప్రారంభంలో చర్మ అలెర్జీలు సంభవించవచ్చు. దురద కలిగించే ఎక్కడైనా ఈ అలెర్జీ సంభవించవచ్చు. వీటితో పాటు, శరీరంపై వాపు, ఆకలి లేకపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నిద్రపోవడంలో ఇబ్బంది, వాంతులు.. వికారం కూడా మూత్రపిండాల వైఫల్యానికి లక్షణాలు..

వెంటనే వైద్యుడిని సంప్రదించండి..

మూత్రపిండాల వైఫల్యానికి సంబంధించి ప్రారంభ లక్షణాలు కనిపిస్తే, వెంటనే మీ వైద్యుడిని సంప్రదించి మీ దినచర్యను మార్చుకోండి. మూత్రపిండాలు దెబ్బతిన్నప్పుడు, శరీరం నుండి వ్యర్థ పదార్థాలను తొలగించడంలో సమస్య ఉంటుంది.. కాబట్టి, వైద్యుడి సలహా మేరకు నీరు తీసుకోవడం తగ్గించాలి. తినేటప్పుడు, త్రాగేటప్పుడు జాగ్రత్త వహించాలి. మీకు డయాబెటిస్ %-% అధిక రక్తపోటు సమస్యలు ఉంటే, మీరు మీ మూత్రపిండాల గురించి మరింత జాగ్రత్తగా ఉండాలి. మూత్రపిండ వైఫల్యం ప్రారంభ దశలోనే చికిత్స ప్రారంభిస్తే, మూత్రపిండాలు పూర్తిగా దెబ్బతినకుండా నిరోధించవచ్చు.

## బెదిరింపు మెయిల్స్‌పై కేంద్రం అలర్ట్.. తాజ్ మహల్‌లో యాంటీ-డ్రోన్ వ్యవస్థ ఏర్పాటు!



న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. దేశంలో మళ్లీ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎక్కడికక్కడ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. అయితే ఈ ఉద్రిక్తతల తర్వాత తాజాగా ప్రపంచ ప్రసిద్ధి గాంచిన కట్టడమైన తాజ్‌మహల్‌కు ముప్పు తలబెడతామన్నట్టు కొన్ని బెదిరింపులు వచ్చాయి. ఈ నేపథ్యంలో అలర్ట్ అయిన కేంద్ర ప్రభుత్వం, గగనతల దాడుల నుంచి తాజ్‌మహల్‌ను రక్షించేందుకు అధునాత యాంటీ డ్రోన్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తాజ్ మహల్ ప్రాంగణంలో యాంటీ డ్రోన్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్టు అదివారం అధికారులు వెల్లడించారు.ఈ యాంటీ డ్రోన్ వ్యవస్థ తాజ్ మహల్ ప్రాంగణం నుంచి సుమారు 7 నుంచి 8 కి.మీ పరిధిలో పనిచేస్తుందని అధికారులు తెలిపారు. అయితే ప్రస్తుతానికి ప్రధాన గోపురం నుంచి 200 మీటర్లు పరిధిలో మాత్రమే ప్రభావవంతంగా పనిచేసేలా దీన్ని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. ఈ అధునాతన యాంటీ డ్రోన్ వ్యవస్థ అది ఉన్న ప్రాంతంలోని గగనతలంలోకి ఏవైనా అనుమానిత డ్రోన్‌లు ప్రవేశిస్తే వాటిని గుర్తించి, వెంటనే వాటి సిగ్నల్స్‌ను జామ్ చేస్తుంది. తద్వారా ఆ డ్రోన్లను పనిచేయకుండా చేస్తుంది.అయితే, ఈ యాంటీ డ్రోన్ సిస్టమ్ ఎలా పనిచేస్తుందనే దానిపై ఇప్పటికే సంబంధించి పోలీసు సిబ్బందికి శిక్షణ ఇప్పిస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఈ వ్యవస్థను ఆపరేట్ చేయడం కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.. ఈ ప్రక్రియ అతి త్వరలోనే పూర్తవుతుందని అధికారులు వెల్లడించారు. మరోవైపు, తాజ్?మహల్‌కు వచ్చిన బెదిరింపులపై కూడా స్థానిక సైబర్‌క్రైం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. తాజాగా కేరళలోనూ ఇంలాంటి బెదిరింపులు వచ్చాయని.. ఆ విషయంపై కేరళ పోలీసులను సంప్రదిస్తూ దర్యాప్తును ముందుకు తీసుకెళు_న్నట్టు ఏసీపీ సయ్యద్ ఆరిబ్ అహ్మద్ తెలిపారు.మరోవైపు నిత్యం ప్రపంచ దేశాల పర్యాటకులు తాజ్ మహల్ సందర్శనకు వస్తున్న నేపథ్యంలో ఆ ప్రాంతంలో కట్టుదిట్టమైన ఏర్పాటు చేశామని అక్కడ భద్రతా చర్యలు నిర్వహించే సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్, యూపీ పోలీసులు తెలిపారు. ఇక్కడికి వచ్చే వారిని ఎప్పటికప్పుడూ తనిఖీ చేస్తూ పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

## భూగర్భం నుంచి పైకొస్తున్న బంగారం, వజ్రాలు.. సంచలనం రేపుతున్న కొత్త అధ్యయనం..

న్యూఢిల్లీ : ఆఫ్రికా, అంటార్కిటికా వంటి ఖండాల క్రింద ఉన్న భూమి లోతైన పొరల నుండి, ముఖ్యంగా అధిక వేడి ఉండే ప్రాంతాల నుండి, కరిగిన ఖనిజాలు ఉపరితలం వైపు ప్రవహిస్తున్నట్లు ఈ అధ్యయనంలో గుర్తించారు. ఈ 'లీకేజీ'లో బంగారం, వజ్రాలు వంటి అత్యంత విలువైన ఘన పదార్థాలు కూడా బయటకు వస్తున్నాయని పరిశోధకులు తెలిపారు. అయితే, ఈ ప్రక్రియ గురించి, ఘన పదార్థాలు భూమి లోపలి పొరల నుండి ఎలా బయటకు వస్తాయి అనే దానిపై పూర్తి సమాచారం ఇంకా తెలియదు.

బంగారం, వజ్రాల పుట్టుకపై కొత్త వెలుగు: భూమి యొక్క ఉపరితలంపై లభించే బంగారం, వజ్రాలు వంటివి ఈ విధంగా భూమి యొక్క కేంద్ర భాగాల నుండి, ముఖ్యంగా మాంటిల్ పొర నుండి ఏర్పడి, వేడి ఒత్తిడి వల్ల ఉపరితలం వైపు ప్రవహిస్తున్నాయని ఈ అధ్యయనం పేర్కొంది. ఈ అద్భుతమైన ప్రక్రియ భూమి లోపల జరిగే భౌగోళిక మార్పులను, ఖనిజాల కదలికను అర్థం చేసుకోవడంలో కొత్త కోణాన్ని అందిస్తుంది. ఇది భూమి యొక్క చరిత్రను, దాని లోపలి నిర్మాణాన్ని మరింత లోతుగా తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది.

పరిశోధన ప్రాధాన్యత: సిడ్నీ విశ్వవిద్యాలయ పరిశోధకులు నిర్వహించిన ఈ అధ్యయనం, భూమి లోపల జరిగే సంక్లిష్ట ప్రక్రియలపై కొత్త వెలుగును ప్రసరిస్తుంది. భూమి యొక్క అంతర్గత పొరలలో జరిగే వేడి మార్పిడి, ఖనిజాల ప్రవాహం, శిలల నిర్మాణంపై దీనికి ముందున్న ఆలోచనలను ఇది సవాలు చేస్తుంది. భవిష్యత్తులో ఖనిజ నిక్షేపాల అన్వేషణకు కూడా ఈ పరిశోధనలు తోడ్పడగలవు. భూమి ఉపరితలంపై మనం చూసే సంపద కేవలం పైపొరల నుంచే కాకుండా, భూమి లోతైన గర్భం నుంచే వస్తుందని ఈ అధ్యయనం సూచిస్తోంది.



ఏమిటీ భూగర్భ రహస్యం: భూమి అంతర్భాగం గురించి పరిశోధనలు నిత్యం జరుగుతూనే ఉంటాయి. తాజాగా, భూమి కేంద్రం (కోర్) నుంచి విలువైన లోహాలు, ముఖ్యంగా బంగారం, భూపొరల్లోకి (మాంటిల్) లీక్ అవుతున్నాయని ఒక కొత్త అధ్యయనం వెల్లడించింది. ఈ ఆవిష్కరణ భూమి నిర్మాణం, ఖనిజాల ఉనికి గురించి మనకున్న అవగాహనను పూర్తిగా మార్చేస్తోంది. భూమిపై ఉన్న బంగారంలో దాదాపు 99.999% కేంద్రభాగంలోనే కేంద్రీకృతమై ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

పరిశోధనలోని కీలక అంశాలు: సాధారణంగా, భూమి యొక్క అంతర్భాగం (కోర్), మాంటిల్ పొరల మధ్య ఎటువంటి పదార్థ మార్పిడి జరగదని భావిస్తారు. అయితే, తాజా అధ్యయనం ప్రకారం, అధిక ఉష్ణోగ్రతలు, పీడనం కారణంగా భూమి కోర్ నుండి బంగారం వంటి భారీ, విలువైన లోహాలు ద్రవరూపంలో మాంటిల్ పొరలోకి నెమ్మదిగా ప్రవహిస్తున్నాయి. ఇది భూమి అంతర్భాగంలో జరిగే ఒక నిరంతర ప్రక్రియగా గుర్తించారు.

భూమిపై బంగారానికి మూలం:భూమి ఏర్పడిన తొలినాళ్లలో, భారీ లోహాలైన బంగారం, ప్లాటినం వంటివి గురుత్వాకర్షణ శక్తి వల్ల భూమి కోర్‌లోకి వెళ్లి పేరుకుపోయాయి. భూఉపరితలంపై మనం వెలికితీస్తున్న బంగారం కేవలం ఒక చిన్న శాతం మాత్రమే. భూగర్భం నుంచి ఈ లోహాలు మాంటిల్‌లోకి ప్రవహించడం ద్వారా, కొన్ని మిలియన్ల సంవత్సరాల కాలంలో అవి క్రమంగా భూఉపరితలం వైపు ప్రయాణించి, మనం నేడు చూస్తున్న బంగారం నిల్వలకు దోహదపడి ఉండవచ్చు. ఈ కొత్త సిద్ధాంతం బంగారంతో పాటు ఇతర విలువైన లోహాలు భూమి ఉపరితలంపైకి ఎలా వచ్చాయనే ప్రశ్నకు కొత్త కోణాన్ని అందిస్తోంది.

భవిష్యత్ పరిశోధనలకు బాట: ఈ అధ్యయనం భూమి అంతర్భాగంలోని రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం గురించి మరింత లోతుగా పరిశోధించడానికి ప్రేరణనిస్తుంది. భూమి కోర్ మాంటిల్ మధ్య జరిగే పరస్పర చర్యలను అర్థం చేసుకోవడం ద్వారా భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు వంటి భూగర్భ కార్యకలాపాలను మరింత మెరుగ్గా అంచనా వేయడానికి సహాయపడుతుంది. ఈ ఆవిష్కరణ భూగ్రహంపై ఖనిజ వనరుల పంపిణీ, వాటి ఉనికి గురించి మరింత అవగాహనను పెంచుతుంది. ఇది భవిష్యత్తులో ఖనిజాల అన్వేషణ, వెలికితీత పద్ధతులపై కూడా ప్రభావం చూపవచ్చు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# అదిగో చిరుత- భయాందోళనల్లో శ్రీవారి భక్తులు

అమరావతి : గతంలో లాగే తిరుమలలో మరోసారి చిరుతల సంచారం ఆరంభమైనట్టే కనిపిస్తోంది. తాజాగా అలిపిరి నడకమార్గంలో చిరుత సంచరించింది. ఈ మార్గంలో తిరుమలకు వెళ్తోన్న భక్తులకు తీవ్ర భయాందోళనలకు గురి చేసింది. సమాచారం అందుకున్న వెంటనే తిరుమల తిరుపతి శేషాచలం అడవుల్లో చిరుతలు, ఎలుగుబంట్లు, ఇతర వణ్య ప్రాణుల సంఖ్య భారీగా పెరుగుతోందనడానికి తాజా ఉదంతం ఉదాహరణగా చెప్పుకోవచ్చు. గత ఏడాది చిరుతల సంచారం శ్రీవారి భక్తులను భయాందోళనలకు గురి చేసిన విషయం తెలిసిందే. అలిపిరి, శ్రీవారిమెట్లు, గాలిగోపురం పరిసర ప్రాంతాల్లో చిరుతలు కనిపించాయి అప్పట్లో.వాటిని కదలికలను ఎప్పటికప్పుడు గుర్తించడానికి సుమారు 500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అలిపిరి నుంచి గాలిగోపురం, శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం, 38వ మలుపు, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం క్యాంపస్ సహా మొత్తం ఏడు చోట్ల చిరుతల సంచారాన్ని గుర్తించారు అప్పట్లో.గత ఏడాది అలిపిరి మెట్ల మార్గంలో తిరుమలకు వెళ్తోన్న నెల్లూరు జిల్లా కొవ్వూరుకు చెందిన ఆరేళ్ల బాలిక లక్షితపై చిరుత దాడి చేసి చంపిన విషయం తెలిసిందే. కాలినడకన తిరుమలకు వచ్చే శ్రీవారి భక్తులను చిరుత బారిన పడకుండా ఉండటానికి తక్షణ రక్షణగా చేతికర్రలను అందించింది అప్పటి పాలక మండలి.ఇప్పుడు మరోసారి చిరుతల బెడద మొదలైంది. అలిపిరి కాలిమార్గంలో చిరుత సంచరించించింది. 350వ మెట్టు సమీపంలో భక్తులు చిరుతను గుర్తించారు. భయంతో భక్తులు పరుగులు తీశారు. వెంటనే టీటీడీ భద్రత సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఈ సమాచారం అందిన వెంటనే భద్రత సిబ్బంది హుటాహుటిన 350 మెట్టు వద్దకు చేరుకున్నారు.భక్తులను అప్రమత్తం చేశారు. అలిపిరి మెట్ల మార్గంలో గుంపులు పంపించారు. మైక్ లో గోవింద నామాలు జపిస్తూ భక్తులు కొండపైకి గుంపులు గుంపులుగా బయలుదేరి వెళ్లారు. మైక్ లో అలికిడి చేయడం వల్ల చిరుత బెదిరిపోతుందని, భక్తుల వద్దకు వచ్చే ప్రయత్నం చేయదని టీటీడీ సిబ్బంది వివరించారు.భక్తులు ఒంటరిగా కొండపైకి వెళ్లొద్దని సూచించారు. గుంపులుగా మాత్రమే వెళ్లాలని కోరారు. 12 సంవత్సరాలలోపు వయస్సున్న వారిని ఈ మార్గంలో అనుమతించకూడదని ప్రాథమికంగా నిర్ణయిం చారు. భక్తుల భద్రత కోసం టీటీడీ అటవీ విభాగం సిబ్బంది అలిపిరి నడకమార్గం పొడవునా పెట్రోలింగ్ ఏర్పాటు చేశారు.

## శ్రీవారి సేవకులుగా వీరికి అవకాశం, సంస్కరణలు- కొత్త బాధ్యతలు..!



అమరావతి : తిరుమలలో శ్రీవారి సేవ చేయాలనే కోరిక చాలా మందికి ఉంటుంది. కొంత మందికే అవకాశం దక్కుతుంది. శ్రీవారి సేవ కోసం ముందుకొస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. ప్రస్తుతం అమలు చేస్తున్న విధానంతో పాటుగా కొత్త సంస్కరణలను ప్రవేశ పెట్టేందుకు టీటీడీ నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా ఇతర ఆధ్యాత్మిక కేంద్రాల్లో సేవకుల విధానం పైన అధ్యయనం చేస్తున్నారు. తిరుమలలోనూ కొత్త విధానం అమల్లోకి తెస్తున్నారు. మరిన్ని బాధ్యతలను కేటాయిం పుకు నిర్ణయం తీసుకున్నారు. సేవకుల కోటా పైనా స్పష్టత ఇచ్చారు.

సేవలు – మార్పులు : తిరుమలలో శ్రీవారి స్వచ్ఛంద సేవలు పలు మార్పులు చేర్పులతో అందుబాటులోకి రానున్నా యి. టీటీడీ అధికారులు ఇప్పటికే ఇషా ఫౌండేషన్ (కోయంబత్తూర్), శ్రీసత్యసాయి సేవా సంస్థ (పుట్టపర్తి), ఆర్ట్ ఆఫ్ లివింగ్ (బెంగళూరు) వంటి సంస్థలను సందర్శించి, వాటిపై అధ్యయనం చేశారు. శ్రీవారి సేవ(తిరుమల మరియు తిరుపతి), పరకామణి సేవ, నవనీత సేవ, గ్రూప్ లీడర్స్ (సీనియర్ సేవక్స్) సేవల జూలై నెల కోటాను మే 29న ఉదయం 11 గంటలకు విడుదల చేస్తా రు. కాగా, పదవీ విరమణ పొందిన గవర్నమెంట్?ఉద్యోగులు రెండేళ్లుగా సేవలో పాల్గొంటున్నారు. 45 నుంచి 70 సంవత్సరాల వయసు మధ్య ఉన్నవారు ఇందులో పాల్గొనవచ్చని టీటీడీ తెలిపింది. ఇకపై వీరిని గ్రూప్ లీడర్స్‌గా పిలవనున్నారు.


వీరికి అవకాశం : వీరు 15 రోజులు, నెల లేదా మూడు నెలల వ్యవధితో సేవ చేయడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. వీరు శ్రీవారి సేవకుల హాజరును నమోదు చేయడం, పనిని నిరంతరం పర్యవేక్షిం చడం, వ్యక్తిగత పనితీరును ముల్యాంకనం చేయడం వంటి బాధ్యతలను నిర్వర్తిస్తారు. పరకామణి సేవలో కనీస విద్యార్హత పదో తరగతి చదివిన పురుషులకు మాత్రమే అవకాశం కల్పించాలని టీటీడీ నిర్ణయిం చింది. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్ ద్వారా పరకామణి సేవను నమోదు చేసుకోవచ్చు. అయితే, ఆఫ్ లైన్ లోనూ శ్రీవారి సేవా కోటా అందుబాటులోకి తేవాలనే అభ్యర్థనలు వస్తున్నాయి. కాగా, ఆఫ్ లైన్ లో ఇవ్వడం వల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయని ఫిర్యాదులు రావడంతో ఆన్ లైన్ లో ఇస్తున్నామని.. సంస్కరణలు తెస్తున్నామని ఈవో చెబుతున్నారు.

కొత్త బాధ్యతలు : శ్రీవారి సేవకులకు కొత్త బాధ్యతలను కేటాయిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం వివిధ కేటగిరీల్లో కొనసాగుతున్న వాటితో పాటుగా గోమాతలకు సేవ చేసేందుకు 'గోసేవ'ను అందుబాటు లోకి తీసుకురానున్నారు. అదే విధంగా గ్రూప్ లీడర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి వారికి దశలవారీగా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇక.. తిరుమలలో తిరునామధారణ కార్యక్రమాన్ని పునరుద్ధరించారు. శ్రీవారి సేవకులతో తిరుమలలోని 18 ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతోందని అధికారులు వివరించారు.

## 'ఆ నలుగురి'కి ఏపీలో థియేటర్లు గోవిందా?

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన తాజా చిత్రం హరిహర వీరమల్లు. ఈ సినిమా జూన్ 12వ తేదీన విడుదల చేయడానికి నిర్మాతలు రంగం సిద్ధం చేశారు. ఇటువంటి తరుణంలోనే జూన్ ఒకటో తేదీ నుంచి థియేటర్ల బంద్ కు కొందరు ఎగ్జిబిటర్లు పిలుపునిచ్చారు. వాస్తవానికి ఎగ్జిబిటర్లెవరూ సొంతంగా థియేటర్లను నడుపుకోవడంలేదు. 95 శాతం మంది అగ్ర నిర్మాతలకు లీజుకు ఇచ్చేశారు. కొన్నిచోట్ల మాత్రమే కొందరు సొంతంగా నడుపుకుంటున్నారు. ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో థియేటర్లన్నీ వీరిచేతిలోనే ఉన్నాయి. బంద్ కు పిలుపునివ్వడానికి ప్రధాన కారణం లీజు పద్ధతి కాకుండా లాభాల్లో వాటా పంచుకునే పద్ధతి కావాలని.ఈ ప్రతిపాదన తీసుకువచ్చినవారు థియేటర్లు చేతిలో ఉన్నవారే అని పవన్ కల్యాణ్ తోపాటు జనసేన నాయకులు, కార్యకర్తలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హెూం శాఖ కార్యదర్శితో కలిసి చర్చించారు. థియేటర్ల బంద్ ను వెనక్కి తీసుకున్నప్పటికీ దీనివెనక ఉన్న కుట్రకోణాన్ని ఛేదించాలని నిర్ణయించారు. తాజాగా పవన్ కల్యాణ్ కూడా సినిమావారికి కనీస కృతజ్ఞత లేదని, ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్నా కనీసం ఒక్కరు కూడా వచ్చి ముఖ్యమంత్రిని కలవలేదంటూ మండిపడ్డారు. దీంతో ఒక్కసారిగా చిత్ర పరిశ్రమ ఉలిక్కిపడింది. థియేటర్ల బంద్ వెనక ఏపీలో ఒక ప్రధాన రాజకీయ పార్టీకి చెందిన నేతలు ఉన్నారని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.థియేటర్ల బంద్ నకు పిలుపునిచ్చి వెనక్కి తీసుకున్నప్పటికీ ఎవరి ఆదేశాల మేరకు వారు పిలుపునిచ్చారు? ఎవరి మాటలు వింటున్నారు? తన సినిమా విడుదలయ్యే సమయంలో ఎందుకు బంద్ అన్నారు? తదితర విషయాలపై పవన్ కల్యాణ్ ఆరా తీస్తున్నా రు. ఏపీలో ఆ నలుగురికి థియేటర్లు లీజు పద్ధతిలో ఉన్నాయి. భవిష్యత్తులో వారికెవరికీ థియేటర్ యాజమాన్యం లీజుకివ్వ కుండా సొంతంగా నడుపుకోవడానికి అవసరమైన సహాయ సహకారాలన్నింటినీ అందించాలని ఏపీ ప్రభుత్వం, రాష్ట్ర సినిమాటోగ్రఫీశాఖ భావిస్తున్నారు.థియేటర్ యాజమాన్యం నడుపుకుంటే వారికి ఎంత లాభం వస్తుంది? టికెట్ ధరలు ఎలా ఉండాలి? క్యాంటిన్ లోని తినుబండారాల ధరలు ఎలా ఉండాలి? ప్రేక్షకులను ఎలా థియేటర్లకు రప్పించాలి? అనే విషయాలపై అధికారులు సమాలోచనలు జరుపుతున్నారు. రానున్న కాలంలో ఏపీలో ఆ నలుగురితో థియేటర్ యాజ మాన్యం లీజును రద్దుచేసుకునే అవకాశం కనపడుతోందని సినీ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.

## ఏపీలో కోవిడ్ అలర్ట్ ఉపసంహరణ..! టీడీపీ మహానాడు కోసమేనా ?



అమరావతి : ఏపీలో కరోనా కేసులు పెరుగుతున్నాయి. అధికారికంగా ఒకటి రెండు కేసులు మాత్రమే కనిపిస్తున్నా తెరవెనుక వీటి సంఖ్య ఎక్కువే ఉందన్న చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో కేంద్రం ఐదు రోజుల క్రితం కరోనా అలర్ట్ ను జారీ చేసింది. ఇందులో గతంలో కరోనా సమయంలో విధించిన ఆంక్షల తరహాలోనే పలు కీలక సూచనలు చేసింది. వీటిని తప్పనిసరిగా పాటించాలని అధికారులకు కూడా ఆదేశాలు పంపింది. అయితే మూడు రోజుల వ్యవధిలోనే దీన్ని వెనక్కి తీసుకుంది.ఈ నెల 21న ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ అధికారులకు జారీ చేసిన మార్గదర్శకాల్లో రాష్ట్రంలో కరోనా వ్యాప్తి నేపథ్యంలో ప్రజలు గుంపులు గుంపులుగా తిరగకుండా చూడాలని, రైల్వే స్టేషన్లు, ఎయిర్ పోర్టులు, బస్టాండ్లలోనూ కరోనా మార్గదర్శకాలు పాటించాలని, వృద్ధులు, గర్భిణీలు కూడా ఇంటివద్దే ఉండాలని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, మాస్కులు ధరించాలని, కోవిడ్ లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, విదేశాలకు వెళ్లి వచ్చిన వారు సైతం పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యం బాగోలేకపోతే ఎవరినీ కలవకుండా ఇంటివద్దే ఉండాలని కోరింది.అయితే ఏమైందో ఏమో కానీ మే 24న జారీ చేసిన మరో ఉత్తర్వుల్లో ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్.. తమ శాఖ డైరెక్టర్, వైద్యవిద్యాశాఖ డైరెక్టర్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ కు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో కొన్ని కరోనా కేసులు నమోదైన నేపథ్యంలో మే 21న జారీ చేసిన మార్గదర్శకాలపై జిల్లా కలెక్టర్లు స్పష్టత కోరారని, దీనిపై వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సమీక్ష నిర్వహించారని తెలిపారు.. ఇందులో ఏపీలో 3 కేసులు మాత్రమే నమోదైనట్లు తెలిపారు. ఇవి కూడా తీవ్రమైనవి కావని వెల్లడించారు.కేంద్రం కూడా కోవిడ్ పై ఎలాంటి మార్గదర్శకాలు జారీ చేయలేదని, పరిస్థితి అదుపులోనే ఉందని భావిస్తున్నట్లు కేంద్రం తెలిపిందనని కమిషనర్ పేర్కొన్నారు. అలాగే వైద్యవిద్యాశాఖ డైరెక్టర్ కూడా ఆస్పత్రుల్లో జ్వరం కేసుల్లో పెరుగుదల లేదని తెలిపినట్లు చెప్పారు. తాజా పరిస్థితిని కింది స్థాయిలో అధికారులు నిశితంగా గమనించి వైద్య పరికరాలు, పీపీఈ కిట్లు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కాబట్టి మే 21న జారీ చేసిన మార్గదర్శకాల్ని ఉపసంహరించుకుంటున్నట్లు ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ తెలిపారు.కరోనాపై కేంద్రం నుంచి వచ్చే సూచనల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. అయితే ఇలా కరోనా మార్గదర్శకాలు అర్ధాంతరంగా ఉపసంహరించుకోవడం వెనుక టీడీపీ మహానాడు ఉందన్న చర్చ జరుగుతోంది. కరోనా మార్గదర్శకాలు అమల్లో ఉంటే టీడీపీ మహానాడు నిర్వహణపై ఉల్లంఘన కేసులు నమోదయ్యే అవకాశం ఉందని భావించి ఇలా ప్రభుత్వం మూడు రోజుల్లోనే వెనక్కి తగ్గిందా అన్న చర్చ సాగుతోంది.

## లోకేష్ కు ప్రమోషన్ - 2019లో ఇలాగే, కూటమిలో కీలక మలుపు..!

అమరావతి : ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతోంది. దీంతో, రాజకీయంగా కొత్త నిర్ణయాలకు టీడీపీ అధినాయకత్వం సిద్ధం అవుతోంది. అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ తొలి మహానాడుకు భారీగా ఏర్పాట్లు చేసారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహానాడు వేదికగా కీలక నిర్ణయాలను ప్రకటించనున్నారు. టీడీపీలో నారా లోకేష్‌కు కీలక పదవి అప్పగించేందుకు మహానాడు వేదికగా నిలవనుంది. ప్రభుత్వంలో ప్రమోషన్‌కు సమయం ఉండటంతో.. ముందుగా పార్టీలో ప్రమోషన్ దాదాపు ఖరారైంది.

మహానాడు వేదికగా : కడప వేదికగా మూడు రోజుల పాటు టీడీపీ మహానాడు జరగనుంది. ఇందు కోసం భారీగా ఏర్పాట్లు చేసారు. ఏపీలో కూటమి ప్రభుత్వం కొనసాగుతున్న వేళ మహానాడులో తీసుకునే రాజకీయ నిర్ణయాల పైన ఆసక్తి కనిపిస్తోంది. ఇప్పటికే ఈ బాధ్యతలను పార్టీ సీనియర్లకు అప్పగించారు. కాగా, మంత్రి లోకేష్‌కు పార్టీలో – ప్రభుత్వంలో ప్రమోషన్ ఇవ్వాలని కొంత కాలంగా పార్టీ నేతల నుంచి డిమాండ్ వస్తోంది. డిప్యూటీ సీఎం హెూదా ఇవ్వాలనే డిమాండ్ పైన వివాదం కొనసాగింది. లోకేష్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలనే టీడీపీ నేతల డిమాండ్ పైన జనసేన నేతలు విభేదించారు. దీంతో, ఈ అంశం ఎవరూ ప్రస్తావన చేయవద్దని టీడీపీ ఆదేశించటంతో ఆ చర్చ ఆగిపోయింది.

లోకేష్ కు పట్టం : కాగా, ఇప్పుడు పార్టీలో కీలక బాధ్యతల పైన డిమాండ్ వినిపిస్తోంది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడి(వర్కింగ్ ప్రెసిడెంట్)గా ఆయనకు బాధ్యతలు అప్పగించాలని టీడీపీ శ్రేణుల నుంచి అధిష్ఠానంపై పెద్దఎత్తున ఒత్తిడి వస్తోంది. పార్టీ అధినేతగా – సీఎం బాధ్యతల్లో చంద్రబాబు బిజీగా ఉండటంతో పార్టీ నిర్వహణ ఇక లోకేష్‌కు అప్పగించాలనే చర్చ వినిపిస్తోంది. 2014–19 కాలంలో పార్టీని విస్మరించిన కారణంగానే 2019 ఎన్నికల్లో ఓటమి ఎదుర్కోవాల్సి వచ్చిందని పార్టీ నేతలు గుర్తు చేస్తున్నారు. పూర్తిగా ప్రభుత్వంపైనే దృష్టి పెడితే పార్టీ దెబ్బతింటుందని, పార్టీ కార్యకలాపాలకు కూడా నిర్ణీత సమయం కేటాయించాలని సూచిస్తున్నారు. 2024లో మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీకి కచ్చితంగా సమయం కేటాయిస్తామని ఆయన చెబుతూ వచ్చారు. కానీ ఇప్పుడు అది కూడా సాధ్యం కావడం లేదు.



మారుతున్న పరిస్థితులు : క్షేత్ర స్థాయిలో పరిస్థితుల్లో వేగంగా మార్పు కనిపిస్తోంది. పార్టీ పైన దృష్టి పెట్టకపోతే 2014–2019 అనుభవాలు పునరావృతమవుతాయని సీనియర్ నేతలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. దీంతో, పార్టీ నుంచి సరికొత్త ప్రతిపాదన వస్తోంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న లోకేశ్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్ చేయాలని జిల్లాల నుంచి వస్తున్న డిమాండ్. దీని పైన చంద్రబాబు ఆలోచన ఏంటనేది వెల్లడి కావాల్సి ఉంది. కడపలో మూడ్రోజులపాటు జరిగే మహానాడులో ఈ అంశంపై లోతుగా చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. పార్టీ నేతలు మాత్రం లోకేష్‌కు కొత్త బాధ్యతలు ఖాయమని చెబుతున్నారు.

## రేవంత్ కేబినెట్‌లో ఇద్దరు ఔట్, ఐదుగురు ఇన్ - హైకమాండ్ ఫైనల్ లిస్టు..!

హైదరాబాద్: తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. ఎంతో కాలంగా మంత్రివర్గ విస్తరణ పైన కసరత్తు కొనసాగుతోంది. ఎట్టకేలకు ఇప్పుడు అనుమతి లభించింది. అదే సమయంలో టీపీసీసీ కార్యవర్గం పైనా నిర్ణయం తీసుకున్నారు. ఈ నెలాఖరులో మంత్రివర్గ విస్తరణ జరగనుంది. సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనలో భాగంగా పార్టీ అధినాయకత్వం తో సుదీర్ఘ సమావేశాలు నిర్వహించారు. అందులో భాగంగా సామాజిక సమీకరణాలు.. సామర్థ్యం ఆధారంగా మంత్రివర్గంలో ఒకరిద్దరిని తప్పించటం.. అయిదుగురికి అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.



సుదీర్ఘ కసరత్తు : తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం సిద్దమైంది. ఈ నెల 30 లేదా 31 తేదీల్లో విస్తరణ ఉండే అవకాశం ఉంది. ఇదే సమయంలో టీపీసీసీ కార్యవర్గం కూర్పు ఖరారైంది. ఢిల్లీలో సీఎం రేవంత్ పార్టీ ముఖ్య నేత కేసీ వేణుగోపాల్‌తో పీసీసీ చీఫ్ తో కలిసి సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఒక నిర్ణయానికి వచ్చారు. ఈ రోజు రాహుల్ లో భేటీ కానున్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)కి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించనున్నట్లు తెలిసింది. వీరి నియామకం విషయంలో సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యతనిస్తూ ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. టీపీసీసీ లో నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్ల విషయంలోనూ సామాజిక సమీకరణాల ఆధారంగా నిర్ణయం తీసుకున్నారు. ప్రాంతాల సమతుల్యత పాటించాలని డిసైడ్ అయ్యారు.

ఆ మంత్రులు ఔట్ : మంత్రివర్గ విస్తరణ కూడా దాదాపుగా ఓ కొలిక్కి వచ్చింది. వారంరోజుల్లో మంత్రివర్గ విస్తరణతో పాటు.. పీసీసీ పదవుల భర్తీకి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. కేసీ వేణుగోపాల్‌తో భేటీ సందర్భంగా కొత్తగా మంత్రివర్గంలో ఐదుగురికి చోటు కల్పించడంపై నిర్ణయం జరిగినట్లు తెలుస్తోంది. కుల గణన, బీసీ రిజర్వేషన్లకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీ, అదేబాటలో మంత్రివర్గ విస్తరణలోనూ సామాజిక న్యాయాన్ని పాటించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఐదు మంత్రి పదవుల్లో రెడ్డి సామాజిక వర్గానికి ఒకటి ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయించగా, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అవకాశం కల్పించాలనే నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది. కాగా, ఓ సామాజిక వర్గానికి సంబంధించిన పదవిపై మాత్రం సందిగ్ధత నెలకోగా. .ఈ రోజు సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు.ఓసీ కేటగిరీలో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరికి అవకాశం కల్పించే అంశంపైనా చర్చించినట్లు తెలిసింది. ఇక.. మంత్రివర్గంలో ఒకరిద్దరికి స్థానచలనం తప్పదనే చర్చ వినిపిస్తోంది. మంత్రులు గా తెలిగించిన వారికి పార్టీలో బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. ఇప్పటికే వివాదాస్పద వ్యాఖ్యలతో విమర్శలకు గురైన మంత్రితో పాటుగా.. మరో మంత్రి పేరు తెర మీదకు వస్తోంది. కాగా, సామాజిక సమీకరణాల ఆధారంగా తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఇక.. తెలంగాణ రాజకీయాల్లో ప్రధాన చర్చగా నిలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత లేఖపైనా ఈ భేటీలో చర్చ జరిగినట్లు తెలిసింది. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గంపై ఇప్పటికే తుది జాబితాను ఖరారు చేయగా, దాన్ని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఆమోదించాల్సి ఉంది. ఈ రోజు ఈ మేరకు తుది ఆమోదం లభించే అవకాశం కనిపిస్తోంది.

# ECI Announces June Bypoll Schedule For Gujarat, Kerala, Punjab, West Bengal

The Election Commission of India (ECI) on Sunday declared the schedule for by-elections to five Assembly constituencies across Gujarat, Kerala, Punjab, and West Bengal.As per the official announcement, polling in these four states is scheduled to take place on 19 June, with vote counting set for June 23.The Commission's notification also outlined other key dates related to the electoral process. The gazette notification will be issued on May 26.Candidates will have until June 2 to file their nominations, with scrutiny scheduled for June 3. The final date for withdrawal of candidatures will be June 5.In March, the Aam Aadmi Party (AAP) named its leader Gopal Italia as its candidate for the Visavadar Assembly seat in Gujarat.This constituency, located in Junagadh district, has remained vacant since December 2023 following the resignation of AAP MLA Bhupendra Bhayani, who subsequently joined the Bharatiya Janata Party (BJP).



# PM Modi Begins Gujarat Visit With Roadshow Joined By Colonel Sofiya Qureshi's Family



The family of Colonel Sofiya Qureshi, one of the two female military officers who briefed the nation on India's cross-border counter-terror operations under Operation Sindoor, took part in Prime Minister Narendra Modi's roadshow in Vadodara, Gujarat, on Monday.Colonel Qureshi's parents, Taj Mohammad and Halima Qureshi, greeted Prime Minister Modi as thousands of people lined the streets during the roadshow, which began at Vadodara's Harni Airport and featured traditional cultural performances, reported the Hindustan Times.More than 50,000 people were expected to attend another roadshow in Ahmedabad later that same day - the first day of Modi's two-day visit to his home state following the Operation Sindoor strikes.Hoardings have been erected across Ahmedabad, lauding the armed forces' achievements during the operation.During the visit, Modi is set to inaugurate and lay the foundation stones for development initiatives valued at over ?82,950 crore in Dahod, Bhuj, and Gandhinagar.Officials confirmed that in Bhuj - one of the areas targeted by Pakistani drone strikes in retaliation for India's cross-border operation - Modi will unveil 33 projects worth ?53,414 crore.These include improvements to Kandla Port infrastructure, investments in solar energy, power transmission systems, and roads and buildings.In Kharod, Dahod, the Prime Minister will launch a range of projects, including railway expansion, water supply, roadworks, urban infrastructure, housing schemes, and buildings, totalling over ?24,000 crore.This includes the inauguration of a new Locomotive Manufacturing Shop, developed at a cost of ?21,405 crore, along with India's first 9000 HP locomotive engine.These comprise the doubling of key lines such as Anand-Godhra, Mehsana-Palanpur, and Rajkot-Hadmatiya, the electrification of the 107-km Sabarmati-Botad line, and the gauge conversion of the Kalol-Kadi-Katosan section.On Tuesday, the Prime Minister will inaugurate the UN Mehta Institute of Cardiology and Research Centre in Gandhinagar, as well as more than 22,000 housing units built under the Pradhan Mantri Awas Yojana, collectively worth ?1,006 crore.He will also lay the foundation stones for several new facilities, including a new 1800-bed inpatient block with an outpatient department in Ahmedabad, and a 500-bed infectious diseases unit.As part of urban development funding, Modi will distribute cheques totalling ?2,731 crore to 17 municipal corporations and ?569 crore to 149 municipalities under the Swarnim Jayanti Mukhyamantri Shaheri Vikas Yojana for infrastructure-related works.

# Railway Staff Given Three-Month Window To Choose Unified Pension Scheme: Ministry Issues Directive



In a recent instruction, the Railway Ministry directed all 17 zone railroads to promptly and effectively inform their employees about the options available under the Unified Pension Scheme (UPS). In a circular dated May 21, the ministry emphasised the necessity of clear and proactive communication in ensuring that railway personnel are aware of their rights and choices.The ministry's communication, addressed to Principal Chief Personnel Officers across zones, stressed that timely and comprehensive dissemination of information is essential. It also underlined the need to actively support employees in making decisions regarding their pension preferences.Railway Staff Given Three-Month Windo w To Choose Unified Pension Scheme Ministry Issues Directive To facilitate this process, the ministry has ordered the establishment of facilitation camps across various locations. These camps are to be manned by teams comprising human resources officials, finance department representatives, and subject matter experts. The objective is to guide employees through the available pension options, resolve their queries, and assist with the registration process.Furthermore, the government has directed that complete records be kept at each assistance camp. This involves tracking the dates and locations of the camps, the number of participants, and how many employees completed their pension registration during these sessions.As per the guidelines, employees eligible to switch to the UPS must exercise their option within three months starting from April 1, 2025, unless the Central Government announces an extension.With this initiative, the ministry aims to ensure that all eligible railway employees have sufficient clarity and support to make informed decisions about their retirement security.


# State Records 43 Fresh Cases, Health Emergency Services On Alert



Maharashtra has seen a surge in COVID-19 cases, with the state's health department reporting 43 new infections on a recent Sunday. This increase has pushed the total number of active cases to 209.Specifically, Mumbai has emerged as a significant hotspot, contributing 35 of these new cases, while Pune has reported eight. Since the start of the year, Maharashtra has witnessed 300 COVID-19 cases, with a notable spike in May, where 242 new infections were recorded, representing 80 percent of the total cases for the year. Mumbai, in particular, has been significantly affected, with 248 cases accounting for 82.67 percent of the state's total infections.The recent rise in COVID-19 cases is not confined to Maharashtra alone but is a nationwide concern, with Kerala leading in the number of infections followed by Tamil Nadu and Maharashtra. Delhi, too, has experienced a slight increase in case numbers. Despite this uptick, the Union Health Ministry has provided some reassurance, stating that most of the cases so far have been mild and manageable with home care. There hasn't been any significant evidence to suggest that the currently circulating COVID-19 variants are more severe or contagious. To address the situation, the ministry has issued advisories urging the public not to panic but to stay alert.According to the Indian SARS-CoV-2 Genomics Consortium (INSACOG), recent findings have identified cases of new COVID-19 variants in India, including one instance of the NB.1.8.1 variant and four cases of the LF.7 variant. However, the World Health Organization (WHO), as of May 2025, has classified these subvariants as Variants Under Monitoring (VUMs), indicating they are not yet considered Variants of Concern (VOCs) or Variants of Interest (VOIs).This categorization comes despite these variants contributing to the rise in COVID-19 cases in China and other parts of Asia. In India, the JN.1 variant remains the most prevalent, detected in 53% of the samples analyzed, trailed by the BA.2 and other Omicron sublineages.The Union Health Ministry has emphasized the robustness of India's national surveillance system, managed through the Integrated Disease Surveillance Programme (IDSP) and the Indian Council of Medical Research (ICMR)'s sentinel surveillance network. This system continuously monitors respiratory illnesses, including COVID-19, to ensure a timely and effective response to any changes in the pandemic's trajectory.

# Pawan Kalyan Reminds Tollywood Of Jagan's Torture!

Andhra Pradesh, deputy chief minister, Pawan Kalyan has delivered a strong and resounding verdict to the members of Telugu film industry. This is in view of the recent theatres bandh that was called by the exhibition sector.Frustrated with these developments, the deputy chief minister has written to the Telugu film industry and used a hard set of words to explain his intentions. He used the citation of the previous government and the kind of pressure that it exerted on the film industry to prove his point.Top actors, directors, and technicians in the Telugu film industry faced a lot of trouble and insults during the previous government. It seems like important film organizations like the Telugu Film Chamber, Producers' Council, and Movie Artists Association have forgotten these incidents, Kalyan stated aMovies made with investments of several crores need full support. Also, people working in this creative industry must be treated with respect. Before the elections, leaders like Chandrababu Naidu and Pawan Kalyan clearly said that the government should not act with bias or personal revenge.But the previous government targeted individuals. They created problems for films of people they didn't like sometimes even sent officials like Tahsildars to theatres during releases to cause trouble. How can producers forget this?In contrast, the current coalition government has shown that it treats everyone equally. For example, even when a film related to Akkineni Nagarjuna's family released, the Andhra Pradesh government supported it properly. The coalition believes the system must be fair and should not trouble the people who depend on it, the communication from the DCM's office read.



# Trump Vs Harvard: Those Student Details Are Key Now?



It is already known that the President of the United States, Donald Trump has taken a pretty significant stand against improper handling of international affairs. In this context, he has banned the prestigious served University from accepting international students in view of the recent operational changes.After imposing this ban on the intake of international students, Donald Trump has now delivered shock to the Harvard University and here is looking into the story.Trump primarily appears to be frustrated by the fact that Harvard has the majority of its elite students from the International community, and he did not react kindly to the same.Why isn't Harvard saying that almost 31% of their students are from FOREIGN LANDS, and yet those countries, some not at all friendly to the United States, pay NOTHING toward their student's education, nor do they ever intend to. Nobody told us that!We want to know who those foreign students are, a reasonable request since we give Harvard BILLIONS OF DOLLARS, but Harvard isn't exactly forthcoming. We want those names and countries. Harvard has $52,000,000, use it, and stop asking for the Federal Government to continue GRANTING money to you, Trump stated.Trump further added that the federal government of United States might soon contemplate the option of stopping the funding to the university due to the kind of international student activity that is happening here.Trump has taken a stand where he is prioritising the American community over, and even Harvard University is having to face the brunt of the attack. It has to be seen where the situation would end up now.

# H-1B Issue: Walmart Cuts 1500 Jobs, Indian CTO Blamed!




It is already known that the United States of America is witnessing a very peculiar situation with regard to the H1B visa issuance process. It has become an extremely elongated and tough process to secure this visa these days.In this context, the latest plan of action implemented by Walmart is rising more suspicion. The company has reportedly fired over 1500 people.Walmart recently announced that it will lay off about 1,500 employees, mainly from its technology team, online shopping warehouses, and advertising department (Walmart Connect). The company says this is part of a bigger plan to improve how it operates and deal with current economic challenges.These job cuts have caused fresh debate about the H-1B visa program in the U.S., which allows companies to hire skilled foreign workers.Some people on social media are blaming Indian-origin Chief Technology Officer Suresh Kumar, claiming that many of Walmart's tech workers are from India on H-1B visas. They believe the layoffs might be done to hire more foreign workers, although there is no official proof of this.This issue is part of a larger trend in the tech industry, where companies like Google, Microsoft, Amazon, and others have cut over 61,000 jobs this year. These companies are trying to reduce costs and update their systems.

# Another AP Ex-Minister Arrested!



Now it is the turn of another Andhra Pradesh farmer cabinet Minister to face the heat.Several YSR Congress leaders are accused of abusing power and carrying out antisocial activities during Jagan's time as the chief of Andhra Pradesh. One such politician who faced several allegations is This already known that former minister in YS Jagan Cabinet Pinnelli Ramakrishna Reddy was already arrested and released by Andhra Pradesh police in an electoral case. Kakani Govardhan Reddy who was a former minister in the Jagan cabinet. Govardhan Reddy is accused of multiple land grabbing and illegal mining activities. In one such case that has been filed against him, he has now had to face the legal consequences as he was arrested by Andhra Pradesh police.Reportedly Andhra Pradesh Police arrested Govardhan Reddy while he was absconding in Kerala. He is arrested in a case related to usage of illegal explosives in mining lands and also threatened the indigenous tribal communities that opposed him.Govardhan Reddy had approached the Andhra Pradesh High Court and also the Supreme Court for anticipatory bail, but his advancements were rejected by the judicial body. Subsequently, he was arrested by the AP police in Kerala while he was absconding and escaping police action.

# Dhoni Last Match, But No Batting?


It is an open secret that MS Dhoni is the most popular player in the IPL and this is despite the fact that it has been five years since he had returned from international cricket. He still commands a humongous following and his entry into the stadium while stepping out to bat is a cinematic expression in itself.However, something extremely untoward happened in today's game between Chennai and Gujarat, as Dhoni could not come out to bat in the first innings.This was primarily due to the disaster show put up by Jadeja, who scored 21 runs from 18 balls with less than 120 strike rate and messed up the opportunity of Dhoni coming up to bat.Jadeja was not scoring many runs, and at the same time was consuming many balls, and thus took away the opportunity for Dhoni to step out to bat. At one point, even Chennai fans were hoping that Jadeja would get out which would lead to Dhoni coming out to bat. But that did not happen.So in the final game of this season for Chennai and also, what could be the final game of the IPL career for Dhoni, it is very sad to note that he did not get the chance to bat. But nevertheless, Chennai still managed to get to a pretty good score of 230 runs in their first innings and will have to defend the same to defeat Gujarat.

# Largest Economies in World: India Beats Japan, What Next?




India is turning out to be a global player when it comes to wider economy and greater market capitalisation. This can be understood from the fact that India has become the fourth largest economy in the world by beating Japan.Here is a look at the market projection of India as the future looks bright and promising.India has officially overtaken Japan to become the world's fourth-largest economy by nominal GDP, according to NITI Aayog CEO B.V.R. Subrahma nyam. This milestone reflects India's sustained economic growth, supported by reforms, favorable demographics, and geopolitical stability.As per the International Monetary Fund (IMF), India's nominal GDP in 2024 reached $3.94 trillion, placing it behind only the U.S. ($28.78 trillion), China ($18.53 trillion), and Germany ($4.43 trillion).Union Minister Sarbananda Sonowal credited this progress to Prime Minister Narendra Modi's leadership since 2014, highlighting the government's "Viksit Bharat" (Developed India) vision. He emphasized citizen participation and inclusive development as key drivers behind this leap.With continued growth, India is projected to surpass Germany by 2026 to become the third-largest economy, and by the early 2040s, it could potentially challenge Japan's and China's lead, depending on structural reforms and global trends.







## మా బ్యాటింగ్ బీభత్సం.. మేం ఫైనల్ చేరాల్సింది: ప్యాట్ కమిన్స్



ఐపీఎల్ 2025 సీజన్‌ను భారీ విజయంతో ముగించడంపై సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ సంతోషం వ్యక్తం చేశాడు. తమ జట్టు ఆటగాళ్లు స్థాయికి తగ్గట్లు ఆడి ఉంటే ఫైనల్ చేరేవాళ్లమని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఆదివారం రాత్రి కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 110 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. ఐపీఎల్ చరిత్రలోనే ఆరెంజ్ ఆర్మీకి ఇది రెండో అతిపెద్ద విజయం కాగా.. ఐదు వరుస ఓటముల తర్వాత కేకేఆర్‌పై ప్రతీకారం తీర్చుకుంది.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన కమిన్స్.. తమ బ్యాటింగ్ బీభత్సంగా సాగిందని చెప్పాడు. 'ఈ సీజన్‌లో మాకు అద్భుతమైన ముగింపు లభించింది. చివరి మూడు మ్యాచ్‌ల్లో మాకు అన్ని కలిసి వచ్చాయి. ఈ మ్యాచ్‌లో మా బ్యాటింగ్ భయంకరంగా ఉంది. మాకు ఉన్న ఆటగాళ్ల స్థాయిని బట్టి మేం ఈ సీజన్ కంటే మరి దారుణంగా ఆడలేం. మా ఆటగాళ్లతో మేం ఫైనల్ చేరాల్సింది. కానీ ఈ ఏడాది మాకు కలిసి రాలేదు. ఈ తరహా బ్యాటింగ్ పిచ్‌లపై మేం 250-260 పరుగులు, ఇతర వికెట్లపై 170 పరుగులు చేసుంటే ఫలితాలు మాకు అనుకూలంగా ఉండేవి. కానీ ఈ సీజన్‌లో మేం అలా చేయలేకపోయాం.ఈ సీజన్‌లో చాలా మందికి అవకాశాలు ఇచ్చాం. జట్టులో ఎంపిక చేసిన ప్రతీ ఒక్కరిని పరిశీలించాం. కానీ కొందరికి అవకాశం ఇవ్వలేకపోయాం. మాకు ఉన్న జట్టు పట్ల చాలా సంతోషంగా ఉన్నాం. కొంతమంది ఆటగాళ్లు గాయాలతో స్వదేశానికి వెళ్లిపోయారు. ఈ సీజన్‌లో మేం 20 మంది ఆటగాళ్లను ఉపయోగించాం.'అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 278 పరుగులు చేసింది. హెన్రీచ్ క్లాసెన్(39 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్స్‌లతో 105 నాటౌట్) అజేయ శతకంతో రాణించగా.. ట్రావిస్ హెడ్(40 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లతో 76), అభిషేక్ శర్మ(16 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 32) అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. కేకేఆర్ బౌలర్లలో సునీల్ నరైన్(2/42) రెండు వికెట్లు తీయగా.. వైభవ్ అరోరా ఓ వికెట్ పడగొట్టాడు.అనంతరం కేకేఆర్ 18.4 ఓవర్లలో 168 పరుగులకే కుప్పకూలింది. మనీష్ పాండే(37), హర్షిత్ రాణా(34), సునీల్ నరైన్(31) టాప్ స్కోరర్లుగా నిలిచారు. జయదేవ్ ఉనాద్కత్(3/24), ఇషాన్ మలింగా(3/31), హర్ష్ దూబే(3/34) మూడేసి వికెట్లు తీసారు.

## ఆర్సీబీ నెత్తిన పాలు పోసిన ధోనీ సేన- రసవత్తరంగా ప్లేఆఫ్స్

ఐపీఎల్ 2025 లీగ్స్ దశ ముగుస్తున్న కొద్దీ.. ప్లేఆఫ్స్ రసవత్తరంగా మారుతున్నాయి. రంజుగా తయారయ్యాయి. ప్లేఆఫ్స్ లో పోటీ పడే జట్లేమిటనేది ఇప్పటికే ఖరారైనప్పటికీ- క్వాలిఫయర్స్ ఎవరిది ఏ స్థానం అనేది ఇప్పుడు అత్యంత ఆసక్తికరంగా మారుతూ వస్తోంది.దీనికి కారణాలు లేకపోలేదు. ఇప్పటికే ప్లేఆఫ్స్ చేరిన గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్.. వరుసగా ఓటములు చవి చూస్తోండటమే దీనికి కారణం. ఇప్పుడు తాజాగా గుజరాత్ టైటాన్స్ మరో మ్యాచ్ లో దారుణంగా ఓడింది. ప్లేఆఫ్స్ బెర్త్ కన్ ఫర్మ్ చేసుకున్న తరువాత రెండో ఓటమి ఇది.ప్రస్తుతం ఆ జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతున్నప్పటికీ- అది కిందికి దిగిపోవడానికి ఎంతో సమయం పట్టదు. గుజరాత్ టైటాన్స్ పొజిషన్ ఎలా ఉండబోతోందనేది- లీగ్స్ లో ఇంకా చివరి మ్యాచ్ లు ఆడబోతోన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ గెలుపోటముల మీద ఆధారపడి ఉంది.తాజాగా- అహ్మదాబాద్ లో చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో ఏకంగా 83 పరుగుల తేడాతో మట్టికరిచింది గుజరాత్ టైటాన్స్ తొలుత బ్యాటింగ్ కు దిగిన సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లల్లో అయిదు వికెట్ల నష్టానికి 230 పరుగులు చేసింది. తన సొంత గడ్డపై ఈ జట్టును కొట్టలేకపోయింది గుజరాత్ టీమ్. 18.3 ఓవర్లల్లో 147 పరుగులకు కుప్పకూలింది.చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్ లో డెవాల్డ్ బ్రేవిస్ మెరుపు బ్యాటింగ్ హైలైట్. 23 బంతుల్లో అయిదు భారీ సిక్సర్లు, నాలుగు ఫోర్లతో 57 పరుగులు బాదాడీ బేబీ ఏబీడీ. గుర్జప్ నీత్ సింగ్ గాయపడటం వల్ల అతని స్థానంలో జట్టులోకి వచ్చాడు డెవాల్డ్. తన సత్తా నిరూపించుకున్నాడు. ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచ్ లల్లో 218 పరుగులు చేశాడు. 42, 32, 0, 53, 42, 57.. పరుగులు కొట్టాడు.బ్రెవిస్ తరువాత డెవాన్ కాన్వే చెప్పుకోదగ్గ ఇన్నింగ్ ఆడాడు. 35 బంతుల్లో 52 పరుగులు బాదాడు. ఆయుష్ మాత్రే, ఉర్వి పటేల్ మెరుపు ఇన్నింగ్.. సీఎస్కే భారీ స్కోర్ కు దారి తీసింది. అనంతరం ఛేజింగ్ కు దిగిన గుజరాత్ టైటాన్స్ ఆరంభం నుంచే తడబడింది. ఎక్కడే గానీ దూకుడుగా ఆడలేకపోయింది. భారీ భాగస్వామ్యాలను నెలకొల్పడంలో విఫలమైంది.సాయి సుదర్శన్- 41, శుభ్ మన్ గిల్- 13, జోస్ బట్లర్- 5, షెర్ఫానె రూథర్ ఫర్డ్- 0, ఎం షారుఖ్ ఖాన్- 19, రాహుల్ తెవాతియా- 12, రషీద్ ఖాన్- 5, అర్షద్ ఖాన్- 20, సాయి కిశోర్- 3, మహ్మద్ సిరాజ్ - 3 (నాటౌట్) పరుగులు చేశారు. 147 పరుగులకే ఆ జట్టు ఆలౌట్ అయింది. 83 పరుగుల తేడాతో ఓడింది.గుజరాత్ టైటాన్స్ చవి చూసిన ఈ ఓటమి.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు టాప్ 2లోకి రెడ్ కార్పెట్ పరిచినట్టయింది. పంజాబ్ కింగ్స్- ముంబై ఇండియన్స్ మధ్య జరిగే మ్యాచ్ లో గెలిచిన జట్టు క్వాలిఫయర్ 1ను ఢీ కొడుతుంది. ఈ మ్యాచ్ సోమవారం సాయంత్రం జరుగనుంది.లక్నో సూపర్ జెయింట్స్ పై జరిగే మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ గనక గెలిచితే ఆ జట్టు క్వాలిఫయర్ 1కు చేరుకుంటుంది. ఆర్సీబీ గనక ఓడిపోతే గుజరాత్ టైటాన్స్ క్వాలిఫయర్ 1లో అడుగు పెడుతుంది. క్వాలిఫయర్ 1కు చేరాలా? వద్దా? అనేది ఆర్సీబీ చేతుల్లోనే ఉంది. లక్నో సూపర్ జెయింట్స్ ను ఓడించి తీరాల్సి ఉంటుంది.

# చీర కట్టులో అందాల కేతిక



'రొమాంటిక్' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన కేతిక శర్మ చేసిన సినిమాలు తక్కువే అయినా సోషల్ మీడియా ద్వారా దక్కించుకున్న పాపులారిటీ చాలా ఎక్కువ అనే విషయం తెల్సిందే. ఈమె అందమైన ఫోటో షూట్స్, వీడియోలు రెగ్యులర్‌గా వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా మరోసారి ఈమె చీర కట్టు ఫోటోలతో సందడి చేసింది. గతంలో ఎన్నో సార్లు అందమైన ఫోటోలు, వీడియోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచిన కేతిక శర్మ ఈ సారి చీర కట్టు ఫోటోలతో మెప్పించింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్‌తో ఆకట్టుకునే కేతిక శర్మ రొమాంటిక్ హీరోయిన్‌గా ఇండస్ట్రీలో గుర్తింపు దక్కించుకున్న విషయం తెల్సిందే.న్యూఢిల్లీలో 1995లో జన్మించిన ముద్దుగుమ్మ కేతిక శర్మ సోషల్ మీడియాలో వీడియోలు, ఫోటోలు షేర్ చేయడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. ముఖ్యంగా ఈమె చేసిన డబ్‌స్మాష్ వీడియోలు బాగా వైరల్ అయ్యాయి. టిక్‌టాక్ వీడియోలు, ఇన్‌స్టారీల్స్ కారణంగా ఏకంగా సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంది. తక్కువ సమయంలోనే ఎక్కువ పాపులారిటీని సొంతం చేసుకున్న ఈ అమ్మడికి హీరోయిన్‌గా మంచి గుర్తింపు లభించింది. కానీ లక్ కలిసి రాకపోవడంతో కమర్షియల్ బ్రేక్ దక్కడం లేదు. ఈ అమ్మడు మోడలింగ్‌పై ఆసక్తితో కాలేజ్ పూర్తి అయిన వెంటనే ఆ రంగం వైపు అడుగులు వేసింది. సోషల్ మీడియాలో వచ్చిన గుర్తింపు కారణంగా ఇండస్ట్రీలో ఆఫర్లు దక్కించుకుంది.2021లో ఆకాష్ పూరితో కలిసి రొమాంటిక్ సినిమాలో నటించి రొమాంటిక్ ముద్దుగుమ్మ గా పేరు సొంతం చేసుకుంది. ఆ తర్వాత నాగ శౌర్యతో కలిసి లక్ష్య సినిమాలోనూ నటించింది. తెరపై అందంగా కనిపించడంతో పాటు, సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా కేతిక శర్మ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా ఉంటుంది. మెగా హీరో వైష్ణవ్ తేజ్‌తో కలిసి రంగ రంగ వైభవంగా సినిమాలో నటించింది. ఆ సినిమాపై చాలా ఆశలు పెంచుకున్న కేతిక శర్మకు నిరాశ మిగిలింది. దాంతో కేతిక ఆఫర్లు చాలా తగ్గాయి. ముఖ్యంగా కేతిక శర్మ పాత్రల ఎంపిక విషయంలో తప్పుడు నిర్ణయాలు తీసుకుంటుంది అనే విమర్శలు వచ్చాయి.కేతిక శర్మ తాజా ఫోటో షూట్‌లో అందమైన చీరకట్టు ఫోటోలతో మెప్పించింది. సాధారణంగానే ముద్దుగుమ్మలు చీర కట్టులో అందంగా కనిపిస్తూ ఉంటారు. అందాల ముద్దుగుమ్మ కేతిక శర్మ చీరకట్టులో మరింత అందంగా కనిపిస్తుంది అంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. చీర కట్టి హొయలు పోతున్న ముద్దుగుమ్మ కేతిక శర్మ మరోసారి అందంగా కనిపించడం మాత్రమే కాకుండా కవ్వించే చూపులతో మెప్పించింది. చీరకట్టు లో కేతిక శర్మ చూపు తిప్పనివ్వడం లేదు అంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. ఈ రొమాంటిక్ హీరోయిన్ ముందు ముందు అయినా సినిమాల్లో బిజీ కావాలని అభిమానులు బలంగా కోరుకుంటున్నారు.

## ఇస్మార్ట్ బ్యూటీ అందాల షో



'నన్ను దోచుకుందువటే' సినిమాతో తెలుగులో 2018లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నభా నటేష్. ఈ కన్నడ బ్యూటీ 2015లో వజ్రకాయ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన విషయం తెల్సిందే. ఆ సినిమాతో కన్నడంలో మంచి గుర్తింపు దక్కించుకుంది. వజ్రకాయ తర్వాత తెలుగులో ఈ అమ్మడు లీ, సాహెబా సినిమాలు చేసింది. ఆ సినిమాలు నభాకు పాజిటివ్ రెస్పాన్స్‌ను తెచ్చి పెట్టాయి. 'నన్ను దోచుకుందువటే' సినిమాతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు దక్కించుకున్న నభా నటేష్ ఆ తర్వాత అదుగో సినిమాలో నటించింది. ఈ అమ్మడికి లక్కీగా ఇస్మార్ట్ శంకర్ సినిమాలో నటించే అవకాశం దక్కింది. ఇస్మార్ట్ శంకర్‌లో ఈమె పోషించిన మాస్ పాత్రకు మంచి మార్కులు దక్కాయి.పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొంది ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో నభా నటేష్‌కి ఇస్మార్ట్ బ్యూటీ అనే పేరు దక్కింది. ఆ సినిమా సూపర్ హిట్ అయినా ఆ వెంటనే కరోనా కారణంగా నభా నటేష్‌కి ఆశించిన స్థాయిలో ఆఫర్లు రాలేదు. ఇస్మార్ట్ క్రేజ్‌ను నభా నటేష్ పెద్దగా సద్వినియోగం చేసుకోలేక పోయింది. గత ఏడాది డార్లింగ్ అనే వెబ్ మూవీలో నటించడం ద్వారా మరోసారి తన నటన ప్రతిభ కనబర్చింది. అయినా కూడా ఆశించిన స్థాయిలో ఆఫర్లు మాత్రం ఈ అమ్మడు దక్కించుకోవడంలో విఫలం అవుతుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు, వీడియోలు అందరి దృష్టిని ఆకర్షిస్తూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అమ్మడికి ఏకంగా 5 మిలియన్‌ల ఫాలోవర్స్ ఉన్నారు. రెగ్యులర్‌గా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసే అందాల ఆరబోత ఫోటోలకు మంచి రీచ్ దక్కుతూ ఉంటుంది. ఫోటోలు షేర్ చేసిన వెంటనే వేలాది మంది అభిమానులు, ఫాలోవర్స్ లైక్ చేయడంతో పాటు, కామెంట్ చేస్తూ ఉంటారు. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలకు సోషల్ మీడియాలో పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. ఇస్మార్ట్ బ్యూటీ అందాల షోకి చూపు తిప్పుకోలేక పోతున్నాం అంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. వైట్ టాప్‌లో నడుము అందం చూపిస్తూ కవ్విస్తున్న ఇస్మార్ట్ బ్యూటీ కవ్వింపులకు అంతా ఫిదా అవుతున్నారు. స్కిన్ షో తో హొయలు పోతున్న ఈ అమ్మడు మరోసారి అందం తో మతి పోగొడుతోంది. ఇంత అందంగా ఉన్న నభా నటేష్‌కి ఇండస్ట్రీలో ఎందుకు ఆఫర్లు రావడం లేదు అంటూ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తూ తెగ కామెంట్స్ చేస్తున్నారు.ఆ మధ్య ఒక తమిళ సినిమాలో నటించబోతుంది అనే వార్తలు వచ్చాయి. కానీ చివరకు ఆ సినిమాలో ఈమెను తీసుకోకుండానే షూటింగ్ ప్రారంభించారట. తమిళ్‌లోనే కాకుండా ఈమె తెలుగు, కన్నడ సినిమాలో కూడా ఆఫర్లు వస్తాయని ఆశించింది. కానీ ఆఫర్ల విషయంలో ఆమెకు ఎప్పుడూ నిరాశే మిగిలింది. టాలీవుడ్‌లో చేసిన ప్రతి సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కించుకున్నా కూడా లక్ కలిసి రాకపోవడంతో ఇక్కడ స్టార్‌డం దక్కలేదు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా పదేళ్లు అవుతున్నా కూడా ఇప్పటి వరకు సరైన బ్రేక్ రాకపోవడంతో ఎదురు చూస్తున్న ఈఅమ్మడు ముందు ముందు అయినా టాలీవుడ్‌తో పాటు, ఇతర సౌత్ భాషల్లో బిజీ అయ్యేనా చూడాలి.

## రష్మిక ది గర్ల్ ఫ్రెండ్ ఎప్పుడు..?

నేషనల్ క్రష్ రష్మిక మందన ఏదైనా సినిమా సైన్ చేస్తే చాలు అది సూపర్ హిట్ అనే లెక్క సెట్ చేసుకుంది. ముఖ్యంగా పాన్ ఇండియా లెవెల్ లో అమ్మడు చేస్తున్న సినిమాలన్నీ కూడా మంచి ఫలితాలు అందిస్తున్నాయి. అందుకే రష్మిక మందన్న వెంట దర్శక నిర్మాతలు పడుతున్నారు. ప్రస్తుతం అమ్మడు ధనుష్ తో కుబేర సినిమా చేస్తుండగా ఆ సినిమా నెక్ట్స్ మంత్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. ఐతే రష్మిక లీడ్ రోల్ లో చిలసౌ డైరెక్టర్ రాహుల్ రవింద్రన్ డైరెక్షన్ లో ఒక సినిమా సెట్స్ మీద ఉంది.ది గర్ల్ ఫ్రెండ్ టైటిల్ తో వస్తున్న ఈ సినిమా టీజర్ ఒకటి రష్మిక ఫ్యాన్స్ ని అలరించింది. ఐతే సినిమా మొదలై దాదాపు ఏడాది పైన అవుతున్నా గర్ల్ ఫ్రెండ్ రిలీజ్ ఎప్పుడన్నది క్లారిటీ రాలేదు. ఓ పక్క రష్మిక వరుస సినిమాలు కమిట్ అవుతూ వాటిని చేస్తూ వెళ్తుంది. సల్మాన్ తో సికిందర్ సినిమా తర్వాత మరో రెండు ఆఫర్లు అమ్మడి ఖాతాలో చేరినట్టు తెలుస్తుంది. ఇటు టాలీవుడ్ లో కూడా విజయ్ దేవరకొండ రాహుల్ సంకృత్యం కాంబినేషన్ మూవీలో రష్మిక హీరోయిన్ ఫిక్స్ అని అంటున్నారు.రాహుల్ రవింద్రన్ ది గర్ల్ ఫ్రెండ్ సినిమాను తన మార్క్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిస్తున్నారని తెలుస్తుంది. ఈ సినిమాలో దీక్షిత్ శెట్టి నటిస్తున్నాడు. సినిమా టీజర్ అలరించగా రిలీజ్ ఎప్పుడంటూ ఆడియన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అసలైతే ఈ సినిమా ఈ సమ్మర్ రిలీజ్ అనుకున్నారు కానీ అవుట్ పుట్ మీద మేకర్స్ అంత సాటిస్ఫైడ్ గా లేరన్నట్టు టాక్ వచ్చింది. అందుకే సినిమాకు ఇంకస్త మెరుగులు దిద్ది రిలీజ్ చేస్తారని టాక్.రిలీజ్ ఎప్పుడన్నది తెలియదు కానీ రష్మిక గర్ల్ ఫ్రెండ్ ఎప్పుడొచ్చినా ఆడియన్స్ కి మంచి ట్రీట్ ఇస్తుందని అంటున్నారు. ముఖ్యంగా రష్మిక ఫ్యాన్స్ కి ఈ సినిమా ఒక స్పెషల్ జోష్ అందిస్తుందని చెబుతున్నారు. రష్మిక కూడా సోలోగా చేసిన గర్ల్ ఫ్రెండ్ మీద చాలా హోప్స్ పెట్టుకుంది. ప్రస్తుతం సౌత్ లోనే కాదు పాన్ ఇండియా లెవెల్ లో రష్మిక క్రేజ్ గురించి తెలిసిందే. అందుకే గర్ల్ ఫ్రెండ్ సినిమాను తెలుగుతో పాటు పాన్ ఇండియా వైడ్ భారీ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. కమర్షియల్ సినిమాతో కాదు రష్మిక అసలైన బాక్సాఫీస్ స్టామినా ఏంటో ఈ సినిమాతో ప్రూవ్ కాబోతుంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST.(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH.
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM